## మంచిమాట

నీకున్నదంతా ఏదో ఒకరోజున
ఇచ్చేయాల్సిందే. నీవెంట ఏదీ
తీసుకెళ్ళలేవు. అంచేత
ఆ ఇచ్చేదేదో ఇప్పుడే ఇవ్వు.
ఇచ్చే గొప్ప అవకాశాన్ని నువ్వే
వాడుకో. ఇవ్వడంలోని ఆనందాన్ని
అనుభవించాల్సింది నువ్వేకానీ
నీ వారసులు కాదు.



# DD9 వార్త

తెలుగు దినపత్రిక






www.dd9vaartha.com | సంపుటి : 01 సంచిక : 43 | సోమవారం, సెప్టెంబర్ 15, 2025 , | పేజీలు - 12 | వెల : 3/-


# సైన్యాన్ని ఛీకొట్టి.. జాతి వ్యతిరేకులకు జై కొట్టే కంగాళి కాంగ్రెస్: మోడీ

**అసోం పర్యటనలో బహిరంగ సభలో ఉతికేసిన ప్రధాని**

**అంగుళం భూమి కబ్జా కాకుండా చేసి తీరుతాం**

**అసామీ భూమిపుత్రులను గేలిచేయడం అనుచితం**

**డబుల్ ఇంజిన్ సర్కారుతో ఈశాన్యానికి దక్కిన మేలు**



**మంగళ్‌డోయ్,సెప్టెంబర్ 14:** కాంగ్రెస్ పార్టీ భారతీయ సైన్యానికి మద్దతు పలకడం మానివేసి, పాక్ ఉగ్రవాదులకు జై కొడుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విమర్శించారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ఆయన రెండో రోజు ఆదివారం అసోంలోని దార్రాంగ్ జిల్లాలోని మంగళ్‌డోయిలో ఓ కార్యక్రమంలో మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరి విచిత్రంగా ఉంటోందని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ పెంచిపోషిస్తోన్న మిగతా2లో...

# ప్రపంచంలో బిజెపియే అతిపెద్ద రాజకీయ పార్టీ: నడ్డా



**విశాఖపట్నం సెప్టెంబర్ 14:** ప్రపంచంలో కాషాయ పార్టీ(బిజెపి)యే అతిపెద్ద రాజకీయ పార్టీ అని, ఇందులో 14 కోట్ల మంది సభ్యులున్నారని, వారిలో రెండు కోట్ల మంది క్రియాశీలకంగా ఉన్నారని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి.నడ్డా ఆదివారం తెలిపారు. బిజెపికి లోక్‌సభలో 240 మంది సభ్యులు, దేశవ్యాప్తంగా 1500 మంది ఎంఎల్ఎలు, 170కిపైగా ఎంఎల్‌సిలు ఉన్నారని ఆయన అన్నారు . ఇక్కడ పార్టీ ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్‌డిఎ పాలన బాధ్యతాయుతంగా పనిచేస్తోందన్నారు. ప్రధాని మోడీ గత 11 ఏళ్లుగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. ఆయనకు ముందున్న ప్రభుత్వాలు రాజకీయాలే చేశాయని, పనిచేయలేదని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. నాడు కుటుంబ రాజకీయాలు, అవినీతి, బుజ్జగింపు రాజకీయాలే నడిచాయన్నారు.బిజెపి ఇచ్చిన హామీ మేరకు ఆర్టికల్ 370ని మిగతా2లో...



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా

**తిరుమల సెప్టెంబర్ 14:** లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా , రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న వారిని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.వీరు ముందుగా ధ్వజస్తంభానికి నమస్కరించి మూలమూర్తి దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం రంగనాయక మండపంలో వేదపండితులు మిగతా2లో...


## 26 మంది ప్రాణాల కంటే డబ్బు విలువైనదా?..

**- భారత్, పాక్ మ్యాచ్‌పై అసదుద్దీన్ ఆగ్రహం**




## అస్సాంలో 5.8 తీవ్రతతో భూకంపం...

**ఉత్తర బెంగాల్, భూటాన్‌లో ప్రకంపనలు**



## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అందుకున్న చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్




**అమరావతి సెప్టెంబర్ 14:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను అందుకున్నారు. లండన్‌లో వెస్ట్ మినిస్టర్ హాల్‌లో జరిగిన అవార్డుల వేడుకలో దేవాన్ష్ కు అవార్డును ప్రదానం చేశారు. వేగవంతంగా చెక్‌మేట్ సాల్వర్-175 పజిల్స్ సాధించిన సందర్భంగా అవార్డు దక్కింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాన్ష్‌కు అభినందనలు తెలిపారు. గురువుల మార్గనిర్దేశంలో నెలలపాటు కష్టపడి ఈ ఘనత సాధించాడని పేర్కొన్నారు. 175 పజిల్స్‌లో ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్ రికార్డు పట్ల గర్విస్తున్నానని అన్నారు.నారా దేవాన్ష్ తండ్రి , ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ 10 ఏళ్ల వయసులోనే ఆలోచనలకు పదను పెడుతూ , ఒత్తిడిలో ప్రశాంతంగా ఉంటూ అంకిత భావంతో దేవాన్ష్ చెస్ నేర్చుకున్నాడని తెలిపారు. అతడి కష్టాన్ని, గంటల తరబడి కఠోర శ్రమను తండ్రిగా ప్రత్యక్షంగా చూశానని అన్నారు. నారా దేవాన్ష్ గతంలోనూ చెస్ డొమైన్‌లో రెండు రికార్డులు సాధించారు.

## గొప్ప రాజనీతిజ్ఞుడు బూర్గుల రామకృష్ణారావు



**• సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ సెప్టెంబర్ 14:** స్టేట్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు 58వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. జిహెచ్‌ఎంసి వద్ద గల బూర్గుల రామకృష్ణారావు విగ్రహం వద్ద పలువురు ప్రముఖులు నివాళ్లు అర్పించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పిసిసి) రాష్ట్రఅధ్యక్షుడు, శాసనసమండలి సభ్యుడు బి.మహేష్‌కుమార్ గౌడ్, బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాం చంద్రరావు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బూసాని వెంకటేశ్వర్లు తదితరులు పలువురు ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పిసిసి) రాష్ట్రఅధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు బి.మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వాణిని ఎలుగెత్తి చాటిన బూర్గుల రామకృష్ణారావు తెలంగాణ ఏర్పడడానికి నాంది పలికారని అన్నారు. తొలి ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు చెరగని మిగతా2లో...




## బీహార్‌లో అన్ని చోట్ల ఆర్జేడీ పోటీ

**కాంగ్రెస్ కూటమిపై ఒత్తిడి పెంచిన ఆర్జేడీ నేత తేజస్వి**

**సీట్ల పంపకంపై ప్రతిష్ఠంభన**




## బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో నటీమణులకు నోటీసులు

## అలాయ్ బలాయ్.. సిఎం రేవంత్ రెడ్డికి దత్తన్న ఆహ్వానం




## పాకిస్తాన్‌లో వరదల విధ్వంసం..

**101 మంది మృతి, నిరాశ్రయులైన 25 లక్షల మంది..**




# 200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా..?: కెటిఆర్



**హైదరాబాద్ సెప్టెంబర్ 14:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్-ఎల్‌బిసి) సొరంగం కూలిన ఘటన జరిగి 200 రోజులు దాటినా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ సర్కారు నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కెటిఆర్ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగురు బాధితుల మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది, కుటుంబాలకు ఎటువంటి పరిహారం కూడా చెల్లించలేదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్నపాటి సమస్యలకే జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపించి హంగామా సృష్టించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఎస్ఎల్‌బిసి ఘటనపై దర్యాప్తు చేయడానికి ఎందుకు ఒక్క బృందాన్ని కూడా పంపలేదని ప్రశ్నించారు.ఒక్క ప్రశ్న కూడా ఎందుకు లేవనెత్తలేదని అడిగారు. బిజెపి బడే భాయ్ ఎందుకు తెలంగాణలో కాంగ్రెస్ చోటే భాయ్‌ని ఎప్పుడూ కాపాడుతున్నారు.. ఇది ఎలాంటి అపవిత్ర బంధం.. అని ఆయన నిలదీశారు. ఆరుగు రు కార్మికులు ప్రాణాలు కోల్పోయి 200 రోజులు దాటినా ప్రభు త్వానికి పట్టడం లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన రోజున, ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని కెటిఆర్ తెలిపారు.ఆ ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ విధ్వంసం చేసిన ప్రతి దానితో పాటు ఎస్ఎల్‌బిసి సొరంగం కూలిపోవడానికి గల కారణాలకు తాము సమాధానాలు రాబడతాం, ఇది బిఆర్ఎస్ వాగ్దానం అని కెటిఆర్ హామీ ఇచ్చారు.

# రాజగోపాల్ రెడ్డి అంశం మల్లు రవి షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్, సెప్టెంబరు14 :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశంపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పందించారు. రాజగోపాల్ రెడ్డిపై ఫిర్యాదు వస్తే చర్చిస్తానని చెప్పుకొచ్చారు. రాజగోపాల్ రెడ్డిపై ఎవరో ఇంట్రెస్ట్ చూపిస్తే కమిటీ చర్చించదని స్పష్టం చేశారు. (ఆదివారం) గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా మల్లు రవి మీడియాతో మాట్లాడారు. అలాగే, సిద్దిపేట డీసీసీ నర్సారెడ్డిపై గజ్వేల్ దళితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయంపై నర్సారెడ్డిని వివరణ ఇవ్వాలని కోరామని పేర్కొన్నారు. పూజల హరికృష్ణపై ఫిర్యాదు వస్తే వివరణ అడిగామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో చేరికలను ఆహ్వానించామని తెలిపారు. ఇంట్రెస్ట్ ఉన్న నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరాలని సూచించారు. మీడియా ముందు అంతర్గత విషయాలు మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు మల్లు రవి. మాజీ మంత్రి కేటీఆర్ తాను తవ్వుకున్న గోతిలో తానే పడ్డారని విమర్శించారు. కేటీఆర్ రాజకీయ నాయకుడు అయితే తాము సన్యాసులమా? అని ఫైర్ అయ్యారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్‌లో చేర్చుకున్న ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించారా అని ప్రశ్నించారు. గత పదేళ్లు ఏం చేశారో కేటీఆర్ చూసుకోని తమను ప్రశ్నించాలని హితవు పలికారు. ఎమ్మెల్యేలు పార్టీ మారలేదంటే కేటీఆర్‌కు అంత ఇబ్బంది ఎందుకని మల్లు రవి నిలదీశారు.

# యూరియా కోసం క్యూలైన్‌లో నిల్చున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్ జిల్లా :** కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. నెలల తరబడి కేంద్రాల చుట్టూ తిరిగినప్పటికీ ఒక్క బస్తా కూడా దొరకడం లేదు. దీంతో యూరియా ఇస్తారనే సమాచారం తెలిసిన వెంటనే కేంద్రాలకు వెళ్లి అర్ధరాత్రి నుంచే పడిగాపులు కాస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు కూడా యూరియా తిప్పలు తప్పలేదు. ఆమె కూడా యూరియా కోసం క్యూలైన్‌లో గంటల తరబడి వేచివున్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్దతండాలో సత్యవతి రాథోడ్‌కు ఐదున్నర ఎకరాల భూమి ఉంది. దానికోసం యూరియా బస్తాల కోసం ఆమె గుండ్రాతిమడుగు రైతు వేదిక వద్దకు ఆదివారం నాడు వచ్చారు. యూరియా బస్తాల కోసం క్యూలైన్‌లో నిల్చున్నారు. తీరా ఆమె లైన్ వచ్చేసరికి ఒక్క బస్తా మాత్రమే అధికారులు ఇచ్చారు. దీనిపై మంత్రి సత్యవతి రాథోడ్ అసహనం వ్యక్తం చేశారు. ఐదున్నర ఎకరాల భూమికి ఒక్క బస్తా మాత్రమే ఎలా సరిపోతుందని ప్రశ్నించారు.

# ఆమెలా పూటకో పార్టీ మారితే 5సార్లు ఎమ్మెల్యే అయ్యేవాడిని
# మంత్రి కొండా సురేఖపై నాయిని ధ్వజం



**వరంగల్ జిల్లా** కాంగ్రెస్‌లో రాజకీయ విభేదాలు భగ్గుమంటున్నాయి. మంత్రి కొండా సురేఖ, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య మొదలైన మాటల యుద్ధం రోజురోజుకీ ముదురుతోంది. అదృష్టం కొద్దీ నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. కొండా సురేఖలా పూటకో పార్టీ మారితే నేను కూడా ఐదు సార్లు ఎమ్మెల్యే అయ్యేవాడినని సెటైర్లు వేశారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య భద్రకాళి ఆలయ పాలకమండలి కమిటీ చిచ్చు రేపింది. ఈ నేపథ్యంలో కొండా సురేఖ వ్యవహార శైలిపై నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. తాము ఏది చేసినా నడుస్తోందని కొండా సురేఖ అనుకుంటున్నారని ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా భద్రకాళి ఆలయ పాలకమండలిని ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. దేవాదాయ శాఖకు మంత్రి అయినంత మాత్రాన ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. అయినా నా నియోజకవర్గంలో ఆమె పెత్తనమేంటని అని ప్రశ్నించారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంబిస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు. ఈ విషయంలో కొండా సురేఖపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. నాయిని వ్యాఖ్యలపై కొండా సురేఖ కూడా అంతే ఘాటుగా స్పందించారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాయిని రాజేందర్ రెడ్డి అదృష్టం కొద్దీ ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. నాయిని రాజేందర్ రెడ్డిపై తాను వ్యాఖ్యలు చేయదలచుకోలేదని వ్యాఖ్యానించారు. అయినా తనకన్నా ముందు ఎమ్మెల్యే కావాలనుకున్న వ్యక్తి ఇప్పుడు అయ్యాడని విమర్శించారు. దేవాదాయ శాఖ మంత్రి హోదాలో గుడిలో ఇద్దరు ధర్మకర్తలను భర్తీ చేసే స్వేచ్ఛ తనకు లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆ భర్తీ చేసిన పోస్టులు కూడా అధిష్ఠానం పంపించిన పేర్లే అని ఆమె వివరించారు. నాయిని రాజేందర్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నాయిని మరోసారి కొండా సురేఖపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇద్దరి మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది.

# బీఆర్ఎస్ సీనియర్ నేత కర్ర శ్రీహరి మరణం పట్ల కేసీఆర్ సంతాపం



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మరణం పట్ల పార్టీ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారితో తనకున్న ఉద్యమ, రాజకీయ అనుబంధాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. గ్రామస్థాయి నుంచి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన శ్రీహరి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు పార్టీ తరఫున నిబద్ధతతో సేవ చేశారని కేసీఆర్ అన్నారు. వారి మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన కర్ర శ్రీహరి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి ఆయన తుదిశ్వాస విడిచారు.

# గ్రూప్-1పై కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.





**హైదారబాద్:** గ్రూప్-1 పరీక్షలపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. గ్రూప్-1 ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాకూడదని కేటీఆర్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. పరీక్షలలో 563 అభ్యర్థుల దగ్గర 3 కోట్ల రూపాయల లెక్కన తీసుకొని ప్రభుత్వం వాళ్ళను ఎంపిక చేసిందని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగల కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. తల్లిదండ్రుల, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకెళ్లుతున్నామని పేర్కొన్నారు. న్యాయనిపుణుల సలహాలు తీసుకుని, ఎట్టి పరిస్థితుల్లో కూడా అడ్డంకులు రావద్దన్న సదుద్దేశంతో గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామని గుర్తుచేశారు. 563 మంది పిల్లల తల్లిదండ్రులకు మూడు కోట్లు పెట్టే స్థోమత ఉంటుందా..? అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయని ప్రజలు బాధపడుతూ ఉండాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని చెప్పుకొచ్చారు. రాజకీయ ప్రయోజనం తప్ప ప్రజల మీద బీఆర్ఎస్ నేతలకు ప్రేమ లేదని పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో కేటీఆర్ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని చామల ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేటీఆర్‌కి.. గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థుల తల్లిదండ్రులు మీడియా ముందుకు వచ్చి బుద్ధి చెప్పాలని అన్నారు. (శనివారం) కేటీఆర్ మాట్లాడిన మాటల్లో.. ప్రజలకు నిజం తెలియాలంటే 563 గ్రూపు-1 అభ్యర్థుల తల్లిదండ్రులు స్పందించాలని ఆయన కోరారు. (ఆదివారం) తాను మాట్లాడిన తర్వాత తక్షణమే మీరు ఎక్కడుంటే అక్కడ వీడియోలు చెయ్యాలని చామల పిలుపునిచ్చారు. మీ ఆర్థిక స్థోమతను వీడియోలో వివరించాలని అన్నారు. ఇది పార్టీ సమస్య కాదు మన బిడ్డల సమస్య అని స్పష్టం చేశారు. రోడ్డు మీదికి రావాలి.. ప్రెస్‌మీట్‌లు పెట్టాలని సూచించారు. లేని సమస్యను సృష్టిస్తున్న కేటీఆర్‌ను చెప్పు దెబ్బలు కొట్టాలని చామల ధ్వజమెత్తారు.

# సింగరేణిని రక్షించింది కేసీఆరే



**హైదరాబాద్ :** సింగరేణిని రక్షించింది కేసీఆరే అని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి నిర్వీర్యం కావడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కారణమని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి మిర్యాల రాజిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తం గా 2050 వరకు థర్మల్ పవర్ వుండవ ద్దని కుట్ర పన్నారు. బొగ్గు బ్లాకులను ప్రయివేటీకరణ చేస్తున్నారు. కేసీఆర్ ను ఒప్పించి కొప్పుల ఈశ్వర్ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశా రు. సింగరేణి కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇప్పించింది కేసీఆర్ ప్రభుత్వం. సింగరేణిలో 40వేలమంది కార్మికులు ఉండటానికి కారణం కేసీఆర్. కేసీఆర్ సీఎం కాకపోతే సింగరేణిలో 25వేల మంది ఉద్యోగులు ఉండేవారు కాదు అని రాజి రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కార్మికసంఘాలకు గౌరవాధ్యక్షులుగా పనిచేసినవారు రాజీనామా చేశారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం మీటింగ్ పెట్టుకుని కొప్పుల ఈశ్వర్‌ను ఎన్నుకున్నాం. కార్మిక చట్టాలకు అనుగుణంగా కొప్పుల ఈశ్వర్‌ను గౌరవాధ్యక్షుడిగా ఎన్నుకున్నాం. అంతకుముందు అనేకమంది తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి గౌరవాధ్యక్షులుగా పని చేశారు. సింగరేణికార్మికులకలాభాల్లో వాటా ప్రకటించకపోతే ప్రకటిస్తామురాజిరెడ్డి హెచ్చరించారు.

# సికింద్రాబాద్‌లోని మేధా హైస్కూల్‌పై విద్యాశాఖ కీలక నిర్ణయం.స్కూల్ లైసెన్స్ రద్దు




**హైదరాబాద్:** హైదరాబాద్‌లో కలకలం రేపిన ఓల్డ్ బోయిన్‌పల్లి మేధా స్కూల్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మేధా పాఠశాల అనుమతులను తెలంగాణ విద్యాశాఖ రద్దు చేసింది. మేధా పాఠశాలలో గుట్టుచప్పుడు కాకుండా అల్ప్రాజోలం తయారీ చేస్తోన్న వైనం వెలుగు చూసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే నిందితులను అదుపులోకి తీసుకున్నారు. తాజాగా మేధా స్కూలుకు ఉన్న అనుమతులను తెలంగాణ విద్యాశాఖ రద్దు చేసింది. మేధా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా.. వారిని వేరే పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వాహనదారులకు బిగ్ అలర్ట్.. బైక్‌ల నుంచి కార్ల వరకూ.. ఇకపై అవి తప్పనిసరి. బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేధా పాఠశాలపై ఈగల్ టీం దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. స్కూల్‌లో గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ తయారీ చేస్తున్నారంటూ పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఈగల్ టీమ్ దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో స్కూల్‌లో ఆల్ఫాజోరం తయారు చేసే మెషీన్లను పోలీసులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. మేధా పాఠశాలకు చెందిన పాత భవనంలో మత్తు పదార్థాల తయారీ జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ కేసులో కొంతమందిని అదుపులోకి తీసుకుని ఈ విషయమై విచారిస్తున్నట్లు తెలిసింది. వారి వద్ద నుంచి 7 కిలోల ఆల్ఫాజోరంతో పాటుగా 20 లక్షల రూపాయల నగదు, కల్లులో కలిపే ఓ పౌడర్‌ను ఈగల్ టీమ్ స్వాధీనం చేసుకుంది. ఈ వ్యవహారంలో మేధా స్కూల్ ప్రిన్సిపల్ కీలక సూత్రధారిగా భావిస్తున్నారు. డ్వాక్రా మహిళలకు తీపికబురు. రెండు శాతం రాయితీ. స్కూల్‌లో డ్రగ్స్ తయారీ.. హైదరాబాద్ నగరంలో భారీ డ్రగ్స్ ఫ్యాక్టరీమరోవైపు రేపటి పౌరుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలలో మూడో కంటికి తెలియకుండా ఇలాంటి వ్యవహారం నడిపించటం పోలీసులతో పాటుగా స్థానికులను కూడా విస్మయపరుస్తోంది. తరగతులు నిర్వహిస్తూనే.. స్కూలు సిబ్బందికి, విద్యార్థులకు ఏ మాత్రం అనుమానం రాకుండా ఈ వ్యవహారం నడిపించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పాఠశాల భవనంలోని రెండు గదుల్లో ఈ డ్రగ్స్ తయారీ వ్యవహారం నడుస్తున్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. పగలు పాఠశాల నిర్వహణ సమయంలో ఎవరికీ అనుమానం రాకుండా ఈ రెండు గదులకూ తాళం వేసేవారని.. స్కూలు ముగిసి, విద్యార్థులు, సిబ్బంది ఇంటికి వెళ్లిన తర్వాత సాయంత్రం నుంచి అల్ప్రాజోలం తయారు చేసేవారని భావిస్తున్నారు.

# 26 మంది ప్రాణాల కంటే డబ్బు విలువైనదా
# భారత్, పాక్ మ్యాచ్‌పై అసదుద్దీన్ ఆగ్రహం




**హైదరాబాద్:** ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పహల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన 26 మంది ప్రాణాల కంటే డబ్బు విలువైనదా? అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడటానికి భారత్ జట్టును అనుమతించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒక కార్యక్రమంలో పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. పహల్గామ్ ఉగ్ర దాడిలో జరిగిన ప్రాణ నష్టం కంటే ఆర్థిక లాభాలు ముఖ్యమా? అని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. 'అస్సాం ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, మిగతా వారందరికీ (బీజేపీ నేతలకు) నా ప్రశ్న ఏమంటే, పహల్గామ్‌లో 26 మంది పౌరులను మతం అడిగి కాల్చి చంపిన పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడకుండా తిరస్కరించే అధికారం మీకు లేదా?' అని నిలదీశారు. కాగా, పహల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన 26 మంది పౌరుల ప్రాణాల కంటే ఈ మ్యాచ్ ద్వారా సంపాదించిన డబ్బు విలువైనదా? అని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. 'ప్రధానమంత్రిని మేం అడుగుతున్నాం. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని, ఉగ్రవాదం, చర్చలు కలిసి జరుగవని మీరు చెప్పారు. ఒక క్రికెట్ మ్యాచ్ నుంచి బీసీసీఐకి ఎంత డబ్బు వస్తుంది. రూ. 2000 కోట్లా, రూ. 3000 కోట్లా? మన 26 మంది పౌరుల ప్రాణాల కంటే ఈ డబ్బు విలువ ఎక్కువా?' అని నిలదీశారు. 26 మంది బాధిత కుటుంబాల వెంట తాము నిన్న ఉన్నామని, రేపు కూడా ఉంటామని అన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా
# సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే సబిత ఫైర్




**హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఫైర్ అయ్యారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కేటాయిస్తారా లేదా అని నిలదీశారు. ఒక వైపు డబ్బులు లేవంటూనే ఉస్మానియా విశ్వ విద్యాలయానికి వెళ్లి ఎన్ని నిధులు కావాలో చెప్పండి అన్న సీఎం గారు.. ఆ నిధులతో పాటు ఇప్పటి వరకు బకాయిపడ్డ రూ. 10 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయండి అని ఆమె డిమాండ్ చేశారు. ఈ నెల 15 నుండి వృత్తి విద్య కళాశాలలు, 16 నుండి డిగ్రీ, పీజీ కళాశాలలు బంద్ చేస్తామంటున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇంటర్ కళాశాలల పరిస్థితి కూడా అంతే.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాక ప్రయివేట్ కళాశాలలు ఉద్యోగులకు జీతాలు చెల్లించలేక, అద్దె ఇతర ఖర్చులకు నిధులు లేక మూత పడే స్థాయికి వచ్చాయి. హాజరు శాతం, ఉత్తీర్ణత అంటూ కొర్రిలు పెడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజనీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చింది. దాదాపు 20 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. రాష్టానికి ఒక్క రూపాయి ఆదాయం రాని కరోనా సమయంలోనూ విద్యార్థులకు సంభంధించిన నిధులు ఆపలేదు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారు.. సరైన తిండి, వసతులు లేక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో పెద్ద ఎత్తున కళాశాలలు మూతపడుతున్నాయి. వేల కోట్ల కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తూనే ఉపాధ్యాయుల, ఉద్యోగుల టిఏ, డిఏలకు డబ్బులు లేవం టూన్నారు. ఇదెక్కడి న్యాయం సీఎం గారు. పేద, మధ్య తరగతి విద్యార్థుల విదేశీ విద్యను సాకరం చేసే ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు వెంటనే విడుదల చేయండి. ఇప్పటికైనా ఎస్సి, ఎస్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి ముఖ్యమంత్రి గారు అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోరారు.

# మహిళా సాధికారతపై ఓం బిర్లా కీలక వ్యాఖ్యలు




**తిరుపతి, సెప్టెంబరు 14 :** మహిళలకు గౌరవం ఇవ్వడం భారతదేశ సంప్రదాయమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాఉద్ఘాటించారు. (ఆదివారం) తిరుపతిలో రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల మహిళా సాధికారత కమిటీ జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఓం బిర్లా పాల్గొని మాట్లాడారు. మహిళల భాగస్వామ్యం లేకుండా ఏ దేశం అభివృద్ధి చెందలేదని చెప్పుకొచ్చారు. మహిళల అభివృద్ధికి రాజ్యాంగం అనేక నిబంధనలు రూపొందించిందని గుర్తు చేశారు. మహిళా సాధికారత ఒక్క రోజులో సాధ్యం కాదని స్పష్టం చేశారు. అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటేనే మహిళా సాధికారత సాధించగలమని ఓం బిర్లా పేర్కొన్నారు.

# అసెంబ్లీకి రాకపోతే ఎలా



**అమరావతి:** పలువురు సభ్యులు అసెంబ్లీకి రాకపోయినప్పటికీ జీతం తీసుకుంటున్నారని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. తిరుపతిలో నిర్వహించిన జాతీయ మహిళా సాధికారత సదస్సులో అయ్యన్న పాత్రుడు పాల్గొని ప్రసంగించారు. ప్రజలు మనల్నిఎ మ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రజా స మస్యలు పరిష్కరించడానికి అని అయ్యన్న పాత్రుడు తెలిపారు. ఉద్యోగాలకు రాకపోతే ఉద్యోగులపై చర్యలు తీసుకుంటున్నామ ని పేర్కొన్నారు. చిరుద్యోగులు సైతం నో వర్క్ నో పే విధానం అనుసరిస్తున్నారని చెప్పారు. అసెంబ్లీకి రాకపోతే తీసుకోవాల్సిన చర్యలపై లోక్‌సభ స్పీకర్ మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. ఏడాదిలో అసెంబ్లీ స మావేశాలు జరిగేదే రోజులు అని తెలిపారు. వాటికి కూడా రాకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు.

# ఈనెల 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు




**తిరుమల :** ఈనెల 16న వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. తిరుమలలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 02వ తేదీ వరకు జరుగనున్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలుసందర్భంగా సెప్టెంబర్ 16న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించను న్నారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 15న ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని సంబంధిత అధికారులు వెల్లడించారు. గమనించి టీటీడీకి సహకరించాలని కోరారు. అష్టదళ పాదపద్మారాధన, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశామన్నారు. తమిళంలో కోయిల్ అంటే 'పవిత్ర పుణ్యక్షేత్రం', ఆళ్వార్ అంటే 'భక్తుడు' , తిరు అంటే ' శ్రేష్ఠ%శీ%', మంజనం అంటే 'స్నానం ' మని అర్థమని అన్నారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అంటే గర్భగుడి, ఆలయ ప్రాంగణాన్ని భక్తులు శుద్ధి చేసే కార్యక్రమమని పేర్కొన్నారు. శుద్ధి జరుగుతున్న సమయంలో శ్రీవారి ప్రధాన మూర్తిని ఒక తెల్లని వస్త్రంతో కప్పి ఉంచుతారని వివరించారు. అన్ని దేవతా మూర్తులను, ఇతర వస్తువులను గర్భగుడి నుంచి బయటికి తెచ్చి, కర్పూరం, గంధం, కుంకుమ, పసుపు, కిచ్చిలి గడ్డ మొదలైన వాటితో కూడిన 'పరిమళం' అనే సుగంధ మిశ్రమంతో శుభ్రం చేస్తారని వెల్లడించారు. ఈ మొత్తం కార్యక్రమం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు మహా యజ్ఞంల కొనసాగుతుందని తెలిపారు. అనంతరం ప్రధాన దేవతపై ఉన్న వస్త్రాన్ని తొలగించి, లోపల ఇతర పరివార దేవతలు, దీపం , పూజ వస్తువులను లోనికి తీసుకొచ్చిన అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పణ ఆగమ శాస్త్రం ప్రకారం జరుగుతుందని తెలిపారు. సంవత్సరానికి నాలుగు సార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి , వార్షిక బ్రహ్మోత్సవాలు ముందు వచ్చే మంగళవారం నాడు ఈ వేడుకను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

# పవన్ కల్యాణ్‌ను విమర్శించే అర్హత ఆమెకు లేదు



**తిరుమల :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను విమర్శించే అర్హత మాజీ మంత్రి రోజాకు లేదని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ విమర్శించారు. పర్యాటక మంత్రిగా రోజా గతంలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని అన్నారు. పవన్ కల్యాణ్ నటుడిగా గతంలో విమానాల్లో తిరిగారని, ఇప్పుడు డిప్యూటీ సీఎంగా విమానాల్లో తిరిగితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. జబర్దస్తీలో డ్యాన్స్ వేసి రోజా చేసిందేమిటి అని కందుల దుర్గేశ్ ఎద్దేవా చేశారు. పవన్ కల్యాణ్ సినిమాల్లో నటిస్తే తప్పేంటని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ 90 శాతం ప్రజలకు సేవ చేస్తుంటే, కేవలం 10 శాతం మాత్రమే సినిమాలకు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్‌కు మీలా కబ్జాలు, దొంగ వ్యాపారాలు ఉన్నాయా అని నిలదీశారు. పవన్ కల్యాణ్‌కు సినిమాలు మాత్రమే ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని కందుల దుర్గేశ్ మండిపడ్డారు. పీపీపీ పద్ధతిలో చేపట్టిన కాలేజీల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తవుతుందని తెలిపారు. ప్రైవేటు వ్యక్తులపై పూర్తి అజమాయిషీ చేసేహక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని పేర్కొన్నారు. మొదలుపెట్టిన ఏ భవనం కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. ఇక రాష్ట్రంలో 10,644 కోట్ల రూపాయలతో 15 నెలల్లో పర్యాటక రంగానికి పెట్టుబడులు సాధించామని కందుల దుర్గేశ్ తెలిపారు. వీటి ద్వారా 8080 మందికి వీటి ద్వారా ఉపాధి లభించిందని పేర్కొన్నారు. రూ.698 కోట్లతో ఇప్పటికే 88 ప్రాజెక్టులను ప్రారంభించామని చెప్పారు. వీటి ద్వారా 3554 మందికి ఉపాధి లభించిందని అన్నారు. దేశంలో పర్యాటక అభివృద్ధిలో పది రాష్ట్రాలుగా ఒకటిగా ఏపీ తయారు పెట్టుకున్నామని తెలిపారు. ఐదేళ్లలో 25 వేల కోట్లు పర్యాటక పెట్టుబడులు ఆకర్షించాలని చెప్పారు.

# తాత వరల్డ్ లీడర్ మనవడు వరల్డ్ రికార్డ్ హెూల్డర్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి మనవడు, మంత్రి నారా లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ అరుదైన ఘనత సాధించారు. తాతకు తగ్గ మనవడుగా.. వరల్డ్ స్థాయి అవార్డును అందుకున్నారు. ఫాస్టెస్ట్ చెక్‌మెట్ సాల్వర్‌గా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను నారా దేవాన్ష్ సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ హాల్లో ప్రముఖుల చేతుల మీదుగా దేవాన్ష్ అవార్డు స్వీకరించారు. అవార్డ్ ప్రదానోత్సవానికి మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును దేవాన్ష్ అందుకోవడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ఇదో ప్రత్యేకమైన ఘనతని వ్యాఖ్యానించారు. ఒక తండ్రిగా పుత్రోత్సాహం పొందుతున్నానని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అటు దేవాన్ష్ అవార్డ్ సాధించడంపై టీడీపీ శ్రేణులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు వరల్డ్ లీడర్, ఆయన మనవడు వరల్డ్ రికార్డ్ హెూల్డర్ అంటూ టీడీపీ వర్గాలు సంబరాలు చేసుకుంటున్నాయి. గతేడాది డిసెంబర్ నెలలో దేవాన్ష్ చదరంగంలో ప్రపంచ రికార్డ్ నెలకొల్పిన విషయం తెలిసిందే. చదరంగంలో అత్యంత క్లిష్టమైన 175 పజిల్స్‌ను వేగంగా పరిష్కరించడం ద్వారా కేవలం తొమ్మిదేళ్ల వయస్సులోనే ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్-175 పజిల్స్ రికార్డును సొంతం చేసుకున్నారు. వ్యూహాత్మకమైన ఆటతీరుతో 11 నిమిషాల 59 సెకన్లలో చెక్‌మేట్ పజిల్స్‌ను దేవాన్ష్ పూర్తి చేసి ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ నేపథ్యంలో తాజాగా.. లండన్‌లో నిర్వహించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్ ప్రదానోత్సవంలో నిర్వాహకుల చేతుల మీదుగా దేవాన్ష్ అవార్డు అందుకున్నారు.

# జగన్‌కు అయ్యన్నపాత్రుడు చురకలు



**తిరుపతి, సెప్టెంబరు14 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికిఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చురకలు అంటించారు. ప్రజాప్రతినిధుల ప్రవర్తన సమాజానికి ఆదర్శప్రాయంగా ఉండాలని సూచించారు. అసెంబ్లీకి కనీసం 50 రోజులైనా హాజరు కావాలనే నిబంధన తప్పనిసరి చేయాలని చెప్పుకొచ్చారు. సభకు హాజరుకాకుండా ప్రభుత్వం గురించి జగన్ మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు అయ్యన్న పాత్రుడు. ఆదివారం తిరుపతిలో రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల మహిళా సాధికారత కమిటీ జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో అయ్యన్నపాత్రుడు పాల్గొని మాట్లాడారు. తిరుపతి లాంటి మహా పుణ్యక్షేత్రంలో మహిళా సాధికారిక సదస్సు జరగడం మంచి పరిణామమని ఉద్ఘాటిం చారు. మహిళల ఆస్తిలో సగం ఆస్తి ఇచ్చినటువంటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌నేనని నొక్కిచెప్పారు. గతంలో ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు ఉన్నప్పుడు మహిళల ఆస్తి హక్కు గురించి చట్టం చేశారని గుర్తుచేశారు అయ్యన్నపాత్రు డు. ఉద్యోగాల్లో మహిళలకు ఎన్టీఆర్ రిజర్వేషన్ తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలను బలోపేతం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని నొక్కిచెప్పారు. ఒక మహిళను అసెంబ్లీకి స్పీకర్ చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శప్రాయమని తెలిపారు. తిరుపతిలో మహిళ యూనివర్సిటీని పెట్టింది కూడా ఎన్టీఆరేనని గుర్తుచేశారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ హెూం మినిస్టర్‌గా వంగలపూడి అనితను పరిచయం చేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ముగ్గురు మహిళలకు సీఎం చంద్రబాబు స్థానం కల్పించారని ఉద్ఘాటించారు. మిగిలిన రాష్ట్రాలు కూడా ఈ విషయాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అయ్యన్నపాత్రుడు సూచించారు.

# వైసీపీ హయాంలో అవినీతి రాజ్యమేలింది: జేపీ నడ్డా



**విశాఖపట్నం, సెప్టెంబరు 14 -:** వైసీపీ హయాంలో అవినీతి రాజ్యమేలిందని కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా (విమర్శించారు. (ఆదివారం) విశాఖపట్నంలో బీజేపీ సారథ్యం యాత్ర ముగింపు సభకు ముఖ్య అతిథిగా జేపీ నడ్డా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడారు. బీజేపీ సారథ్యం యాత్ర విజయవంతంగా సాగిందని ఉద్ఘాటించారు. వైసీపీ అవినీతి పాలనకు కూటమి చరమగీతం పాడిందని చెప్పుకొచ్చారు. ఎన్డీయే పాలనలో ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందని నొక్కిచెప్పారు. 2014కు ముందు దేశంలో అసమర్థ, వారసత్వ ప్రభుత్వాలు ఉండేవని విమర్శించారు. 2014 తర్వాత దేశంలో వచ్చిన మార్పులను ప్రజలు గమనించాలని జేపీ నడ్డా సూచించారు. వైఎస్ జగన్ అక్రమాలు మొత్తం బయటపెడతామని జేపీ నడ్డా హెచ్చరించారు. 11 ఏళ్లలో ఇచ్చిన మాటను అమలు చేశాం..'విశాఖపట్నం ఈస్ట్ కోస్ట్‌కి మణిహారం లాంటిది. నరేంద్రమోదీ అధికారంలోకి రాక ముందు అవినీతి, ప్రజా వ్యతిరేక ప్రభుత్వం నడిచేది. వైసీపీ అసమర్థ, అస్తవ్యస్త ప్రభుత్వాన్ని కూలదోసి కూటమిని ఎంచుకున్నందుకు ప్రజలకు ధన్యవాదాలు. మిగిలిన రాజకీయ పార్టీలు ఏ ఎండకు ఆ గొడుగు పడితే.. బీజేపీ సిద్ధాంతం మీద, కేడర్ మీద ఆధారపడుతోంది. బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ 26 జిల్లాల్లో సారథ్యం యాత్ర చేశారు. ఈ సందర్భంగా మాధవ్, బీజేపీ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు. 11 ఏళ్లలో ఇచ్చిన మాటను అమలు చేశాం' అని జేపీ నడ్డా పేర్కొన్నారు. బీజేపీ ఐడియోలాజికల్ పార్టీ. 'బీజేపీ ఒక ఐడియోలాజికల్ పార్టీ. ప్రపంచంలోనే అత్యధిక మంది కార్యకర్తలు బీజేపీలోనే ఉన్నారు. ఆర్టికల్ 370, అయోధ్యలో రామమందిరం నిర్మాణం, ట్రిపుల్ తలాక్ ఇలా ఎన్నో సమస్యలను పరిష్కరించాం. 11వ లార్జెస్ట్ ఎకానమీగా భారతదేశం ఉండేది. ఇప్పుడు నాల్గోవ లార్జెస్ట్ ఎకానమీగా అవతరించింది. భవిష్యత్‌లో మూడోదిగా అవతరిస్తుంది. డిఫెన్స్, మెడికల్ అనేక రంగాల్లో మేము ముందుకు వెళ్తున్నాం. ఏపీలో చంద్రబాబు నాయకత్వం, మోదీ సహకారంతో కేంద్రం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోంది. వైసీపీ హయాంలో అవినీతి, అక్రమాలు, అరాచక పాలన ఉంది. అంధకారంలోకి వెళ్లిన ఏపీని మోదీ, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళున్నాం. మోదీ మదిలో ఏపీ ఉంటుంది. ఏపీ ప్రజల మదిలో మోదీ ఉంటారు' అని జేపీ నడ్డా ఉద్ఘాటించారు.

# పేర్ని నాని అసత్య ప్రచారాలు చేస్తున్నారు మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్



**కృష్ణా, సెప్టెంబరు14 :** మాజీ మంత్రి పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నం గొడుగుపేట వేంకటేశ్వరస్వామి దేవస్థానం భూములపై అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేవస్థానం భూములపై ఇటీవల దుష్ప్రచారానికి దిగింది వైసీపీ. దేవుడి భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని పేర్ని నాని సంచలన ఆరోపణలు చేశారు. పేర్ని నాని ఆరోపణలను తిప్పికొట్టారు మంత్రి కొల్లు రవీంద్ర. (ఆదివారం) మచిలీపట్నం గొడుగుపేట వేంకటేశ్వరస్వామినిమంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం . భక్తుల సమక్షంలో రూ.45లక్షల లీజు చెక్కు అందజేశారు. చెక్కు అందజేయడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. గొల్లపూడిలో నేషనల్ హైవే పక్కన 40 ఎకరాల దేవస్థానం భూమిని.. రూ.5కోట్లతో విజయవాడ ఉత్సవ కమిటీ అభివృద్ధి చేస్తోందని పేర్కొన్నారు మంత్రి కొల్లు రవీంద్ర. మచిలీపట్నం గొడుగుపేట వేంకటేశ్వరస్వామి దేవస్థానం చరిత్రలోనే రికార్డు స్థాయిలో ఆదాయాన్ని సమకూర్చిందని ఉద్ఘాటించారు. దేవస్థానం భూములు ఎవ్వరికీ బదలాయింపు జరగడం లేదని స్పష్టం చేశారు. కేవలం విజయవాడ ఉత్సవ్ నిర్వహించడానికే 56 రోజుల పాటు లీజుకు ఇచ్చారని క్లారిటీ ఇచ్చారు. దీని ద్వారా దేవస్థానానికి రికార్డు స్థాయిలో రూ.45 లక్షల ఆదాయం సమకూరిందని నొక్కిచెప్పారు. కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని భక్తులను కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దేవస్థానం భూములు అన్యాక్రాంతం కావని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ దేవస్థానానికి ఈ భూముల ద్వారా మరింత ఆదాయం వచ్చేలా కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. దేవస్థానం భూములను లీజుకు తీసుకున్నాం: ఎంపీ కేశినేని శివనాథ్విజయవాడ ఉత్సవ్ నిర్వహణ కోసమే దేవస్థానం భూములను లీజుకు తీసుకున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. అది కూడా దేవస్థానానికి భారీ ఆదాయం వచ్చేలా విజయవాడ ఉత్సవ కమిటీ నిర్ణయం తీసుకుందని వివరించారు. 56 రోజులకు రూ.45లక్షల లీజు మొత్తం స్వామివారి సన్నిధిలో ఇచ్చామని తెలిపారు. తాము వేంకటేశ్వరస్వామి భక్తులమని .. ఎలాంటి తప్పు చేయమని ఉద్ఘాటించారు ఎంపీ కేశినేని శివనాథ్. పార్లమెంట్ సమావేశాలు, ఉప రాష్ట్రపతి ఎన్నిక ఉండటంతో కొంత మిస్ కమ్యూనికేషన్ అయిందని చెప్పుకొచ్చారు. మసులా బీచ్ ఫెస్టివల్ స్ఫూర్తితో విజయవాడ ఉత్సవ్‌ను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజలంతా ఈ ఉత్సవంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం వేసవిలో మసులా బీచ్ ఫెస్టివల్.. దసరాకి విజయవాడ ఉత్సవ్ నిర్వహించి తీరుతామని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# నేటికి దేశవ్యాప్తంగా బాలికలపై లైంగిక వేధింపులు.




**విజయవాడ, సెప్టెంబర్ 14:** విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ కళాశాలలు, పాఠశాలల్లోని ప్రతి తరగతి గదిలో చార్ట్‌లు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. బాలికలను ఇబ్బంది పెడితే.. ఎటువంటి శిక్షలు ఉంటాయో అందరికీ తెలిసే విధంగా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులతోపాటు పాఠశాల, కళాశాలల సిబ్బందికి ఆయన సూచించారు. బాలికలను ఇబ్బంది పెడితే.. ఎటువంటి శిక్షలు ఉంటాయో అందరికీ తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్.. తల్లిదండ్రులతోపాటు పాఠశాల, కళాశాలల సిబ్బందికి సూచించారు. వీటిపై చైతన్యం తీసుకురావడం ద్వారా కొంత వరకు అయినా ఈ లైంగిక వేధింపులను అరికట్టే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. వీటిపై చైతన్యం తీసుకురావడం ద్వారా కొంత వరకు అయినా ఈ లైంగిక వేధింపులను అరికట్టే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఆదివారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జువైనల్ జస్టిస్ కమిటీ, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఏపీ న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా బాలికల సంరక్షణపై సదస్సు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ప్రత్యేక అతిథిగా ముంబై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేవతి మోహితి ధరె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. 1098కు కాల్ చేయడం ద్వారా ఎటువంటి సాయం అయినా పొందవచ్చనే విషయం ప్రతి ఆడపిల్లకు తెలియాల్సి ఉందన్నారు. ఈ లైంగిక వేధింపులను అరికట్టే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. వీటిపై చైతన్యం తీసుకురావడం ద్వారా కొంత వరకు అయినా ఈ లైంగిక వేధింపులను అరికట్టే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఆదివారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జువైనల్ జస్టిస్ కమిటీ, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఏపీ న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా బాలికల సంరక్షణపై సదస్సు నిర్వహించాయి. నేడు దేశవ్యాపంగా మహిళలు, ఆడపిల్లలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సమావేశాలు నిర్వహించడం ద్వారా సమాజానికి సైతం చట్టాలపై అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా మహిళల బాధలను ఈ సమాజం చూస్తూనే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా.. ప్రతి రోజు మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంట్లో కూడా ఆడపిల్ల, మగపిల్లవాడు తల్లిదండ్రులకు ఆయన స్పష్టం చేశారు. అందరూ సమానమనే భావన చూపిస్తే.. వారిలోనూ ఆత్మస్థైర్యం పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు వల్ల బాల్య వివాహాలు చేసి ఆడపిల్లల బరువు వదిలించుకునే కుటుంబాలు ఈ సమాజంలో నేటికి ఉన్నాయన్నారు. అందుకే వారి సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు చేసినా.. కొంతమందికి వాటిపై అవగాహన ఉండటం లేదని చెప్పారు. 13 నుంచి 15 ఏళ్ల వయస్సు ఉన్న ఆడపిల్లల్లు అత్యధికంగా లైంగిక వేధింపులకు గురవుతున్నారని వివరించారు. లైంగిక వేధింపులకు గురైన పిల్లలు మానసికంగా ఇబ్బందిని ఎదుర్కుంటారని తెలిపారు. వారికి మనోధైర్యం కల్పించి.. సమాజంలో ఎదిగేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ లైంగిక వేధింపులకు గురైన బాధితులకు చట్టపరంగా సేవలు అందించాలని న్యాయకమిటీలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# తేజస్వియాదవ్ పర్యటనలో కలకలం సెక్యూరిటీని చేధించుకుని దూసుకొచ్చిన యువకుడు

**బీహార్ :** బీహార్‌లో ప్రతిపక్ష నాయకుడు, ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ పర్యటనలో భద్రతాలోపం తలెత్తింది. ముజఫర్‌పూర్ జిల్లా పర్యటనలో భాగంగా ఒక కార్యక్రమంలో పాల్గొన్న తేజస్వి యాదవ్.. హెలికాప్టర్‌లో తిరిగి వెళ్లేందుకు సిద్ధపడుతుండగా ఓ యువకుడు సెక్యూరిటీ వలయాన్ని ఛేదించుకుని పరుగుపరుగున ఆయన దగ్గరికి వచ్చి పాదాలపై పడ్డాడు.దీనికిముందు ముజఫర్‌పూర్‌లోని కాంతి స్కూల్‌లో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తేజస్వి యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొని బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. సరిగ్గా అప్పుడే నల్లటి చొక్కా ధరించిన ఒక యువకుడు సెక్యూరిటీ వలయాన్ని చేధించుకుని తేజస్వి చెంతకువచ్చి ఆయన పాదాలపైపడ్డాడు. దాంతో ఒక్కసారిగా తేజస్వి దిగ్భ్రాంతికి గురయ్యారు. భద్రతా సిబ్బంది ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. సదరు యువకుడి పేరు షరీఫుల్ ఇస్లామ్‌గా




గుర్తించారు.ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తేజస్వి యాదవ్‌పై ఉన్న అభిమానానికి ఇది నిదర్శనమని కొందరు.. తీవ్రమైన భద్రతాలోపమని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. బీహార్‌లో ఈ తరహా భద్రతాలోపం తలెత్తడం ఇదే ప్రథమం కాదు. గతంలోనూ ఇలాంటి భద్రతాలోపాలు చోటుచేసు కున్నాయి. ఆగస్టులో 'ఓటర్ అధికార్ యాత్ర'లో గుర్తుతెలియని వ్యక్తి భద్రతావలయాన్ని ఛేదించుకుని వచ్చి రాహుల్‌గాంధీని ముద్దు పెట్టుకున్నాడు. రాహుల్‌గాంధీ పూర్ణియాలో తేజస్వి యాదవ్‌తో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది.

# ఒకప్పుడు దేశ ప్రధానులు, సీఎంలను అందించిన పార్టీలు

**బీహార్ :** దేశానికి ప్రధానులను, బిహార్‌కు ముఖ్యమంత్రులను అందించిన పలు రాజకీయ పార్టీలు కాలక్రమంలో కనుమరుగయ్యాయి. వాటి నుంచి పుట్టిన పార్టీలు ప్రస్తుతం దేశ, బిహార్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇంకొన్ని పార్టీలు ఎన్నికలప్పుడు అంతమాత్రంగా ఓట్లను దక్కించుకుని నెట్టుకొస్తున్నాయి. ఈ క్రమంలో ఒకప్పుడు ఒక వెలుగు వెలిగి, పూర్తిగా ప్రాభవాన్ని కోల్పోయిన పార్టీలేవో ఈ స్టోరీలో తెలుసుకుందాం.ఆ పార్టీలు ఇప్పుడు లేవు!మొరార్జీ దేశాయ్, దేవేగౌడ, ఇందర్ కుమార్ గుజ్రాల్, చౌదరి చరణ్ సింగ్, వీపీ సింగ్, చంద్రశేఖర్ వంటి ప్రధానులను, కర్పూరి ఠాకూర్ వంటి పలువురు సీఎంలను అందించిన పార్టీలు ఇప్పుడు అంతగా ప్రాచుర్యం లేవు. కొన్ని పార్టీలు ప్రాభవాన్ని కోల్పోయాయి. ఇంకొన్ని వేరే పార్టీలో విలీనం అయిపోయాయి. ఒకప్పుడు పవర్ ఫుల్?గా ఉన్న పార్టీలు ఇప్పుడు శక్తిహీనంగా తయారయ్యాయి. ఆ పార్టీల చీలిక వల్ల ఏర్పడిన చిన్న పార్టీలు ప్రస్తుతం దేశ, బిహార్ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. జనతా పార్టీ, జనతాదళ్, సంయుక్త సోషలిస్ట్ పార్టీ, లోక్ దళ్ వంటి పార్టీలు ఇప్పుడు దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కనుమరుగయ్యాయి. ఉవ్వెత్తున్న ఎగసిన జనతా పార్టీ జనతా పార్టీ 1977 జనవరి 23న ఏర్పడింది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆర్గనైజేషన్, భారతీయ జనసంఘ్, భారతీయ లోక్ తాంత్రిక్ సోషలిస్ట్ పార్టీ సహా మరికొన్ని పార్టీల కలయికతో జనతా పార్టీ ఏర్పడింది. ఈ క్రమంలో కాంగ్రెస్ సర్కారును ఓడించి జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో జనతా పార్టీ తరఫున మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రి అయ్యారు. అలాగే జనతా పార్టీ బిహార్



సహా 7 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందింది. దీంతో బిహార్ జనతా పార్టీ చీఫ్ సత్యేంద్ర నారాయణ్ సిన్హా ముఖ్యమంత్రి అయ్యారు. కానీ ఆయన బిహార్ ప్రభుత్వాన్ని రెండేళ్లు కూడా నడపలేకపోయారు. 1980 ఎన్నికలలో కాంగ్రెస్ మళ్లీ బిహార్‌లో అధికారంలోకి వచ్చింది. అందుకు ప్రధాన కారణం జనతా పార్టీ విచ్ఛిన్నం.ఐదుగా చీలిపోయిన జనతా పార్టీ1980 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి విడిపోయిన ఐదు పార్టీలు విడివిడిగా పోటీ చేశాయి. బిహార్‌లో ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ విజయానికి ఇదే ప్రధాన కారణం అయ్యింది. ఎందుకంటే ఐదు పార్టీలు ఒకదానికొకటి వేర్వేరుగా ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల ఓట్లు చీలిపోయాయి. దీంతో కాంగ్రెస్ మరోసారి అధికారాన్ని చేజిక్కుకుంది. ఈ విధంగా, జనతా పార్టీ కేంద్రంలోనే కాకుండా బిహార్‌లో కూడా అధికారం కోల్పోయింది.లోక్ దళ్ విలీనం మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు చెందిన లోక్ దళ్‌లో 1982లో చీలిక ఏర్పడింది. ఒక వర్గానికి చరణ్ సింగ్ నాయకత్వం వహించగా, మరొక వర్గానికి కర్పూరి ఠాకూర్, మధు లిమాయే, బిజు పట్నాయక్, దేవీ లాల్, జార్జ్ ఫెర్నాండెజ్ వంటి నాయకులు నేతృత్వం వహించారు. 1983లో కర్పూరి ఠాకూర్ నేతృత్వంలోని లోక్ దళ్, జనతా పార్టీలో విలీనం అయ్యింది. అదే సమయంలో చరణ్ సింగ్ వర్గంలోని లోక్ దళ్ కూడా 1988లో జనతా పార్టీలో విలీనం అయింది. దీంతో లోక్ దళ్ పార్టీ పూర్తిగా కనుమరుగైంది.విచ్ఛిన్నమైన జనతాదళ్1988 అక్టోబర్ 11న జేపీ నారాయణ్ జయంతి సందర్భంగా వీపీ సింగ్ జనతాదళ్‌ను స్థాపించారు. 1989లో బోఫోర్స్ కుంభకోణం ఆరోపణలు రావడంతో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. దీంతో వీపీ సింగ్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి ప్రధాని అయ్యారు. ఆయనకు లెఫ్ట్ ఫ్రంట్, బీజేపీ బయటి నుంచి మద్దతు ఇచ్చాయి. జన్ మోర్చా, జనతా పార్టీ వర్గం, లోక్ దళ్ వర్గం, కాంగ్రెస్ జగ్జీవన్, తమిళ మున్నేట్ర మున్నాని వంటి పార్టీలు జనతాదళ్‌లో చేరాయి. 1996లో జనతాదళ్ యునైటెడ్ ఫ్రంట్ కింద ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ మెజారిటీ రాకపోవడంతో అది కాంగ్రెస్? మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే, ఆ ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగలేదు. దీని తర్వాత, జనతాదళ్ వివిధ వర్గాలుగా విచ్ఛిన్నం కావడం ప్రారంభించింది. దీనిలో బిజు జనతాదళ్, రాష్ట్రీయ జనతాదళ్, జనతాదళ్ సెక్యులర్, జనతాదళ్ యునైటెడ్ వంటి ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయి. దీంతో అసలైన జనతాదళ్ పూర్తిగా కనుమరుగైంది.

# 14 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ

**విశాఖపట్నం:** భారతీయ జనతా పార్టీ 14 కోట్ల మంది సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా నిలిచిందని పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. ఈ 14 కోట్ల మందిలో 2 కోట్ల మంది యాక్టివ్ మెంబర్స్ ఉన్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం లో ఆదివారంనాడు జరిగిన పార్టీ ర్యాలీలో ఆయన ఈ విషయాలు తెలిపారు.'ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ మనది. ఇందులో 14 కోట్ల మంది సభ్యులు ఉన్నాయి. దేశంలోని 20 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. 13 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఉంది. దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అతి పెద్ద పార్టీ కూడా బీజేపీనే. పార్టీకి 240 మంది ఎంపీలు ఉన్నారు. సుమారు 1,500 మంది ఎమ్మెల్యేలు, 170కి పైగా ఎమ్మెల్సీలు



ఉన్నారు' అని నడ్డా చెప్పారు.మోదీ నాయకత్వంపై ప్రశంసలుప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై నడ్డా ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే పాలనను బాధ్యతకలిగిన, స్పందించే పాలనగా అభివర్ణించారు. గత 11 ఏళ్ల మోదీ నాయకత్వంలో సమర్థవంతమైన పనితీరుతో పాటు జవాబుదారీ ప్రభుత్వాన్ని అందించామని చెప్పారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15,000 కోట్లు సమకూర్చిందని చెప్పారు.సైద్ధాంతిక పునాదులు కలిగి పార్టీ నుంచి తాము వచ్చామని, గతంలో రాజకీయాలన్నీ కుటుంబం, అవినీతి, బుజ్జగింపు రాజకీయాల చుట్టూనే నడిచాయని కాంగ్రెస్ పార్టీపై నడ్డా విమర్శలు కురిపించారు. గత ప్రభుత్వాల హయాంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని అన్నారు.

# నా మేధస్సు విలువ నెలకు రూ.200 కోట్లు, డబ్బుకు కొదవలేదు

**నాగపూర్**: పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ వాడకంపై సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతుండటం, ఈ చర్య ద్వారా వ్యక్తిగత లబ్ధి పొందారంటూ తనపై వస్తున్న ఆరోపణలపై కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన మేధస్సు విలువ నెలకు రూ.200 కోట్లు అని, ఆర్థిక ప్రయోజనాల కోసం దిగజారే ప్రసక్తే లేదని చెప్పారు. నాగపూర్‌లోని అగ్రికోస్ వెల్ఫేర్ సొసైటీ కార్యక్రమంలో గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు.'ముందుగా ఒక మాట చెప్పనీయండి. ఇదంతా సొంత సంపాదన కోసం చేయడం లేదు. నేను చెప్పకుంటే మీరు మరో రకంగా ఆలోచించవచ్చు. నాకు పుష్కలంగా ఆదాయం ఉంది. నా మెదడు విలువ.. నెలకు రూ.200 కోట్లు. నాకు డబ్బుల కొరత లేదు' అని అన్నారు. తన కుమారులకు తాను ఐడియాలు ఇస్తుంటానని, అవకతవకలకు ఎప్పుడూ పాల్పడేది



లేదని స్పష్టం చేశారు.ఈ-20 పెట్రోల్ వాడకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుండటంపై చర్చ జరుగుతుండగా, గడ్కరీపై కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇథనాల్‌పై ప్రభుత్వ విధానం వల్ల కేంద్ర మంత్రి కుమారులు ప్రయోజనం పొందారని, ఇందువల్లే ఇథనాల్ ప్రొడక్షన్‌పై చురుగ్గా లాబీయింగ్ చేస్తున్నారని విమర్శించింది.పెయిడ్ క్యాంపెయిన్కాగా, ఇదంతా తనపై జరుగుతున్న 'పెయిడ్ సోషల్ మీడియా క్యాంపెయిన్'గా గడ్కరి కొట్టివేశారు. సోషల్ మీడియా ప్రచారం పెయిడ్ ప్రచారమని.. ఇథనాల్‌కు వ్యతిరేకంగా, రాజకీయంగా తనను టార్గెట్ చేసేందుకు జరుగుతున్న ప్రచారమని తెలిపారు.

# ర్యాలీలతో లండన్ ఉద్రిక్తం ఆందోళనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు

**లండన్:** నగరం ఉద్రిక్తతలకు వేదికగా మారింది. వేలమంది నగర వీధుల్లోకి వచ్చి తమ నిరసనల ను తెలియజేశారు. ఒకవైపు వలసదారులపై వ్యతిరేకతను వ్యక్తంచేస్తూ ఆందోళనలు జరుగగా.. మరోవైపు జాత్యహంకారాన్ని ఖండిస్తూ 'స్టాండప్ టు రేసిజమ్' అనే నినాదంతో మరో ర్యాలీ జరిగింది. ఈ రెండు ర్యాలీల నేపథ్యంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు భారీఎత్తున మోహరించారు. అయినప్పటికీ ర్యాలీలు హింసాత్మకంగా మారడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. లండన్ వీధుల్లో వలసదారుల వ్యతిరేక ర్యాలీలో వేలమంది పాల్గొన్నారు. వలసలవల్ల తమ దేశంలో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నిరసనకారులు తమ డిమాండ్లను గట్టిగా వినిపించడానికి నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నగరంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ తీశారు. కానీ ఈ ర్యాలీలో కొంతమంది నిరసనకారులు హద్దులు దాటడంతో హింసాత్మకంగా మారింది. పోలీసులపై వాటర్ బాటిళ్లు, రాళ్లు రువ్వారు. దాంతో పోలీసులు 26 మందిని అదుపులోకి తీసుకున్నారు.అదే సమయంలో నగరంలో మరో నిరసన ర్యాలీ కూడా జరిగింది.కొన్ని ఐసీ చిప్స్‌లో అమెరికాపై యాంటీ డంపింగ్ ఇన్వెస్టిగేషన్‌ను మొదలుపెట్టింది. వీటిని అమెరికాలోని టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఆన్ చిప్స్ సంస్థలు తయారు




చేస్తుంటాయి. చైనాలో తయారైన సెమీకండెక్టర్లపై అమెరికా వివక్ష చూపుతోందంటూ మరో దర్యాప్తును చేపట్టింది. ఆదివారం మాడ్రిడ్‌లో చైనా వైస్ ప్రీమియర్ లిఫెంగ్, అమెరికా ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ భేటీ కానున్నారు. అమెరికా ఎగుమతి నియంత్రణలు, టారిఫ్‌లు వంటి వాటిని ఈ సందర్భంగా చైనా బలంగా ప్రస్తావించే అవకాశం ఉంది.శుక్రవారం అమెరికా ప్రభుత్వం 23 సంస్థలను ఆంక్షల పరిధిలోని జాబితాలో చేర్చడంతో చైనా ప్రతీకారంగా ఈ నిర్ణయం తీసుకుంది. వీటిల్లో చైనా చిప్స్ తయారీ సంస్థ ఎస్ఎమ్ఐసీ కూడా ఉంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు తన గురిని చైనాపై పెట్టారు. నాటో దేశాలన్నీ రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని శనివారం పిలుపునిచ్చారు. దాంతోపాటు రష్యన్ పెట్రోలియం కొంటున్న చైనాపై 50 నుంచి 100 శాతం సుంకాలు విధిస్తానని కూడా సంకేతం పంపారు.భారీస్థాయిలో డ్రాగన్‌పై సుంకాలు విధిస్తేనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కొన్ని నాటో దేశాలు ఇప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. స్టాండ్ అప్ టు రేసిజమ్ అనే సంస్థ నాయకత్వంలో జాత్యహంకారానికి వ్యతిరేకంగా 5 వేల మంది ర్యాలీలో పాల్గొన్నారు. సమాజంలో సమానత్వం, ఐక్యతను ప్రోత్సహించాలని నిరసనకారులు కోరారు. వివిధ జాతులు, సంస్కృతుల ప్రజలు ఒకే దేశంలో సామరస్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. శాంతియుతంగా తమ నిరసనను తెలియజేశారు. ప్లకార్డులు, బ్యానర్‌లు పట్టుకుని, నినాదాలు చేస్తూ, జాత్యహంకార వివక్షను ఖండిస్తూ ముందుకు నడిచారు.

# సూసైడ్ ప్లాన్‌లో పిల్లలు, భర్త మృతి బతికిన భార్య

**బెంగళూరు:** తమ పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకోవాలని భార్యాభర్తలు ప్లాన్ వేశారు. తొలుత ఇద్దరు పిల్లలను చంపారు. ఆ తర్వాత భర్త ఆత్మహత్య చేసుకోగా భార్య బతికిపోయింది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. కర్ణాటకలోని బెంగళూరు రూరల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హొసోకోట్ తాలూకాలోని




గోనకనహళ్లి గ్రామంలో 32 ఏళ్ల శివు, భార్య మంజుల తమ ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. కొన్నేళ్ల కిందట అతడు ప్రమాదానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో ఉద్యోగం చేయకుండా ఇంట్లోనే ఉంటున్నాడు.కాగా, కుటుంబ ఆర్థిక సమస్యలు పెరుగడంతోపాటు భార్యపై అనుమానం వల్ల దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో కొంతకాలంగా సూసైడ్ చేసుకోవాలన్న భావనలో శివు, మంజుల ఉన్నారు. అయితే పిల్లలు ఒంటరవుతారని వారు భావించారు. ఈ నేపథ్యంలో తొలుత పిల్లలను చంపి ఆ తర్వాత వారిద్దరూ ఆత్మహత్య చేసుకోవాలని ప్లాన్ చేశారు. మరోవైపు శనివారం మధ్యాహ్నం శివు, మంజుల కలిసి మద్యం సేవించారు. సాయంత్రం 4 గంటల సమయంలో తొలుత 11 ఏళ్ల కుమార్తె చంద్రకళ గొంతునొక్కి చంపారు. ఆమె మరణించిందా లేదా అన్న నిర్ధారణ కోసం కుమార్తె తలను నీటిలో ముంచారు. ఏడేళ్ల కుమారుడు ఉదయ్ సూర్యను కూడా అదే విధంగా చంపారు.కాగా, ఆ తర్వాత ఉరి వేసుకోవడానికి మంజుల ప్రయత్నించింది. అయితే అనారోగ్యంతో వాంతి చేసుకున్న భర్త శివు సమీపంలోని షాపు నుంచి ఆహారం కొని తీసుకురావాలని చెప్పాడు. ఆమె తిరిగి వచ్చేసరికి శివు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తాను ఆత్మహత్య చేసుకునే ముందు పొరుగింటి వారి ఫోన్‌లో తండ్రితో మంజుల మాట్లాడింది. జరిగిన విషయం చెప్పింది.మరోవైపు ఇది విన్న పొరుగింటి వారు షాక్ అయ్యారు. మంజుల ఇంటికి వెళ్లి చూడగా ఆమె పిల్లలు, భర్త శివు చనిపోయి కనిపించారు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడకు చేరుకున్నారు. ఇద్దరు పిల్లలు, భర్త మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంజులను అదుపులోకి తీసుకుని ఆమెను ప్రశ్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# 243 స్థానాల్లో పోటీ సై



**ముజాఫర్ పూర్:** మహాఘట్బంధన్ కూటమి గొంతులో వెలక్కాయను ఆర్జేడీ నేత తేజస్వి ప్రసాద్ యాదవ్‌కుక్కారు. రాబోయే ఎన్నికల్లో 243 అసెంబ్లీ స్థానాల్లోపోటీ చేస్తానని ప్రకటించి, మహాఘట్బంధన్ లో సింహభాగం సీట్లు తనవేనని తేల్చిచెప్పారు. ముజఫర్ పూర్‌లోని కాంతిలో జరిగిన కార్మికుల ర్యాలీలో ఈ ప్రకటన చేశారు. మహాఘట్బంధన్‌లో సీట్ల పంపకాల చర్చలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఇక్కడి కాంతి హైస్కూల్‌లో కిక్కిరిసిన జనసమూహాన్ని ఉద్దేశించి ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై విమర్శనాస్త్రాలు సంధించారు. మేము తిరిగి వస్తాం. అర్థం చేసుకోండి, బీహార్‌లోని 243 సీట్లలోనూ తేజస్వి పోటీ చేస్తారు.బీహారీ సీట్ల కుంపటిముజఫర్ పూర్, బోచాహన్, గైఘాట్ కాంతితో సహా నియోజకవర్గాల పేర్లను ఆయన ప్రస్తావించారు, కార్మికులను సిద్ధంగా ఉండాలని కోరారు. యాదవ్ ప్రస్తావించిన ముజఫర్‌పూర్‌ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే నిర్వహిస్తున్నారు. సీట్ల పంపకాల చర్చల సమయంలో కూటమి భాగస్వాములపై ఒత్తిడి తీసుకురావడమే ఈ సందేశం లక్ష్యంగా పెట్టుకుందనే ఊహాగానాలకు ఆజ్యం పోస్తున్నారు. యాదవ్ ప్రకటన రాజకీయంగా చాలా ముఖ్యమైనది. ఇటీవల మహాఘట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి గురించి అడిగినప్పుడు, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రత్యక్ష సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారు. ఈ స్థితిలో యాదవ్ ప్రకటన తో తారాస్థాయి చర్చ రగులుతోంది.

# అస్సాంలో 5.8 తీవ్రతతో భూకంపం బెంగాల్‌లోనూ ప్రకంపనలు



**డిస్పూర్:** అస్సాం లో ఆదివారంనాడు భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.8గా నమోదైంది. ఉదల్‌గిరి జిల్లాకు 16 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం గుర్తించారు. 5 కిలోమీటర్ల లోతుగా ఇది సంభవించినట్టు అధికారులు తెలిపారు. పశ్చిమబెంగాల్, భూటాన్‌లో ప్రకంపనలు వచ్చాయి.అస్సాంలో భూకంపం సంభవించడంతో ప్రజలు భయాందోళనలకు గుర య్యారని, పలువురు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారని తెలుస్తోంది. పరిస్థితిని డిజాస్టర్ మేనేజిమెంట్ బృందాలు చురుకుగా సమీక్షిస్తున్నాయి. కాగా, ఈ ఘటనలో ఎవరూ గాయపడినట్టు సమాచారం లేదని, తమ టీమ్‌లు అప్రమత్తంగా ఉన్నాయని సీనియర్ అధికారి ఒకరు తెలిపా రు.పరిస్థితిని సమీక్షిస్తున్నాం: సీఎంఉదల్గురిలో 5.6 తీవ్రతతో భూకంపం సంభవించిందని, అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం ఉందని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని తెలిపారు.అస్సాంలో భూకంపం సంభవించిందని, ప్రజల భద్రత కోసం ప్రార్థిస్తున్నానని కేంద్ర మంత్రి, మాజీ ముఖ్యమంత్రి సర్బానంద్ సోనోవాల్ సోమాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్నారు.

# లండన్ లోని హెడ్ఫోర్డ్ షేర్ యూనివర్సిటీలో ఎంబీఏ పట్టా పొందిన ఆచంట బలరాం





**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం బోగోలు గ్రామా పంచాయితీ శివారు వెంకటాపురం గ్రామానికి చెందిన బీసీ కులస్తులైన ఆచంట నాగేశ్వరరావు.నాగలక్ష్మి. దంపతుల కుమారుడు ఆచంట బలరాం. ఇతను నాలుగవ తరగతి నుండి పదవ తరగతి వరకు అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాలలో చదువు పూర్తిచేసుకుని తరువాత ఏలూరు విద్యా వికాసలో ఇంటర్ ఎం పి సి పూర్తి చేసుకొని. చెన్నై సత్యభామ యూనివర్సిటీలో బీటెక్ త్రిబుల్ ఈ పూర్తి చేసుకొని లండన్ లో హెడ్ఫోర్డ్ షేర్ యూనివర్సిటీలో ఎంబీఏ చదివి పట్టా పొందారు.

# మంగళగిరిలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ను కలిసిన పోతుల సాయినాథ్



**మదనపల్లి :** విజయవాడ మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ మీడియా అధినేత మరియు జనసేన పార్టీ ఎమ్మెల్సీ వర్యులు అయినటువంటి పిడుగు హరిప్రసాద్ ని శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిసిన తంబళ్ళపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ పోతుల సాయినాథ్ తంబళ్ళపల్లి నియోజకవర్గ సమస్యలపై పిడుగు హరిప్రసాద్ తో చర్చించడం జరిగింది.

# భక్తులతో కిటికీటిలాడిన దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి





**హొళగుంద :**ఆదివారం సందర్బంగా దేవరగట్టు భక్తులతో కిట కిట శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి పూజలు చేశారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ మహిళా భక్తులు ప్రతి మెట్టుకు హారితి ఇస్తూ పైకి ఎక్కారు వచ్చిన భక్తులకు అన్నదాన్నం ఏర్పాటు చేశారుద

# పేరం స్వర్ణలతను పరామర్శించిన ఎం.పీ.పీ.ఉమాదేవి దంపతులు





**యాడికి :**హైదరాబాద్ లో బ్రెయిన్ సర్జరీ చేయించుకుని తాడిపత్రి పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీ ్ ు క ్ ు ం ట ు న్న వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలతను ఆదివారం రోజు స్వర్ణ లత నివాసం నందు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కూడా బొంబాయి రమేష్ నాయుడు, ఎంపీపీ బొంబాయి ఉమాదేవి స్వర్ణలత ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా 'కోలుకోవాలని ఆకాంక్షించారు.

# సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి



**హొళగుంద :** హొళగుంద మండలం ఇంగదహాలు గ్రామం లో బిసి హాస్టల్ వార్డన్ శివుడు పనిచేస్తూ అసిస్టెంట్ బిసి డివిజనల్ ఆపిసర్ గా పదోన్నతి వచ్చిన సన్మాన సభ కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లాఉపాధ్యాక్షుడు యస్ కె గిరి మాట్లాడుతా చిన్నహొతూరు హరివణం ఇంగదహాలు బిసి హాస్టల్ వార్డ్ న్ గా పని చేసి అనేక మంది విద్యార్థులు ఉత్తమ పౌరలుగా తీర్చిదిద్ది తన కళ్ళు ఏదు తూటా తన దగ్గర చదువుకున్న విద్యార్థులు అనేక మంది కి ప్రభుత్వ ఉద్యోగలు వచ్చియి హాస్టల్ లను ప్రభుత్వం తో నిధులు తెచ్చి అభివృద్ధి చేశారు చిత్తూరు జిల్లా పలమనేరు బదిలీ కావడం శివుడు అక్కడ కూడా మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమం లో ప్రహ్లాద రెడ్డి వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ చంద్రన్న శ్రీకాంత్ రెడ్డి %బాఖీ×% నాయకుడు మల్లికార్జున ఫల్గొన్నారు

# చింతలపూడి మండలం ఎర్రంపల్లి సొసైటీ చైర్మన్ తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఎమ్మెల్యే రోషన్ కుమార్

**ఏలూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వార్తలు ప్రతినిధి14:** ఈ సందర్భంగా పుట్ట మహేష్ యాదవ్ మాట్లాడుతూ సొసైటీల చైర్మన్లు రైతులకు అందుబాటులో ఉండి ఏ ప్రభుత్వం నుండి వచ్చిన తదితరులకు సంబంధించిన కార్యక్రమాలు వెంటనే అందించాలని అప్పుడే సొసైటీ అభివృద్ధి చెంది ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గంటా మురళి రామకృష్ణ. మార్కెట్ యార్డ్ చైర్మన్ చీదరాల దుర్గా పార్వతి మధుబాబు. మోరంపూడి వెంకటేశ్వరరావు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల సొసైటీ చైర్మన్లు. మాజీ ఎంపీటీసీ కనుమత్త రెడ్డి రాజారెడ్డి. ఇసుక శ్రీను. నియోజకవర్గ నాయకులు నందిగం సీతారాం తిలక్. (బాబీ ) చిట్లూరి ధర్మరాజు. నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు. చెన్ను శ్రీనివాస్ యాదవ్. అప్పారావు తాటి అప్పారావు కొత్తపూడి శేషగిరిరావు. తాటి శ్రీనివాసరావు. సింగం. ప్రసాద్ రాయప్ప యోబు. సత్తిబాబు. యేసు పాదం. చిన్ను శ్రీనివాస్ యాదవ్.పిల్లల శ్రీను. అసలేటి అజయ్.సుభాని. భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# నేటి ఇంజనీర్లు రేపటి జాతి మౌళిక వనరుల నిర్మాతలు

**(15 సెప్టెంబర్ "జాతీయ ఇంజనీర్ల దినోత్సవం" సందర్భంగా)**

దేశ సమగ్రాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర వెలకట్టలేనిది. శాస్త్రసాంకేతిక నైపుణ్యాలను సకల మానవాళి ఆర్థిక, సామాజిక సంక్షేమాలకు ధారపోసి అపారమైన నిర్మాణాలను నిలబెట్టి జాతికి అంకితం చేస్తారు. భారత దేశానికి అత్యంత గర్వకారణమైన ఇంజనీరు మోక్షగుండా విశ్లడవేశ్వరయ్య జన్మదినం సందర్భంగా ప్రతి ఏట 15 సెప్టెంబర్ రోజున "జాతీయ ఇంజనీర్ల దినోత్సవం (నేషనల్ ఇంజనీర్స్ డే)" పాటించడం కొనసాగుతున్నది. జాతీయ ఇంజనీర్ల దినం వేదికగా జాతి అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్రను వివరించడం, రేపటి తరానికి అవసరమైన కట్టడాల గూర్చి ఆలోచనలు చేయడం, ఉత్తమ ఇంజనీర్లను సన్మానించుకోవడం లాంటి కార్యక్రమాలను చేపట్టవచ్చు.

**ఆదర్శ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య:** 15 సెప్టెంబర్ 1861న ముద్దనహెల్లి, చికబల్లాపూర్, కర్నాటకలో జన్మించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిన్నతనం నుంచే చదువుల్లో రాణిస్తూ మద్రాస్ యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, 1885లో బొంబాయి ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ విభాగంలో ఏఈగా చేరిపోయి బదిలీ అవుతూ నాసిక్, ధూలే, పూనెల్లో ఉద్యోగం చేశారు. 1896లో పదోన్నతి పొంది ఈఈగా సూరత్, పూనెల్లో సేవలు అందించారు. నీటి పారుదలశాఖ, సానిటరీ విభాగాల్లో బొంబాయిలో పని చేశారు. 1898లో చైనా, జపాన్‌ను సందర్శించి పలు ఆధునిక సివిల్ ఇంజనీరింగ్ మెలకువలు పొందారు. 1909లో బ్రిటీష్ ప్రభుత్వ సర్వీసు నుంచి పదవి విరమణ పొంది, మైసుర్ ప్రభుత్వ సెక్రెటరీగా, దీవాన్ ఆఫ్ మైసూర్‌గా, టాటా స్టీల్ బోర్డ్ డైరెక్టర్‌గా 1955 వరకు అమూల్య సేవలు అందించారు.

**సివిల్ ఇంజనీర్‌గా విశ్వేశ్వరయ్య విశ్వరూపం:** సివిల్ ఇంజనీరుగా, ఆపదర్థిక వేత్తగా, నీటి యాజమాన్య నిపుణుడిగా, డ్యాముల నిర్మాతగా, స్టేట్స్‌మెన్‌గా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి దేశాభివృద్ధికి బీజాలు వేశారు. 1912 – 1918 వరకు 19వ మైసూర్ దివాన్‌గా విధులు నిర్వహించి "ఫాదర్ ఆఫ్ మాడ్రన్ మైసూర్"గా పేరుగాంచారు. మైసుర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక మైన "కృష్ణ సాగర్ డ్యామ్"ను నిర్మించారు. 1909లో వరదలను తట్టుకునే విధంగా మూసీనదిపై హుసేన్‌సాగర్ డ్యామ్‌ను నిర్మించడానికి సూచనలు చేశారు. విశాఖపట్టణం సముద్ర కోతను అడ్డుకోవడానికి, తిరుమల తిరుపతి రోడ్డు నిర్మాణానికి బాటలు వేశారు. నీటిపారుదలశాఖలో తొలిసారి "బ్లాస్ట్ సిస్టమ్"ను ప్రవేశపెట్టారు. 1903లో పూనె వద్ద కడక్‌వాస్లా డ్యామ్‌నకు తొలిసారి ఆటోమాచిక్ గేట్లు, ఫ్లడ్ గేట్లు అమర్చారు.

**మోక్షగుండం ప్రతిభకు భారతరత్న కిరీటం :**1955లో భారత ప్రభుత్వం చేత "భారతరత్న" పౌర పురస్కారం, కింగ్ జార్జ్ చేతుల మీదుగా "నైట్ వుడ్" బిరుదు, "సర్" బిరుదులను పొందారు. గ్వాలియర్‌లోనడ్యామ్, బీహార్‌లో బ్రిడ్జ్, మైసూర్ సోప్ ఫాక్టరీ, మైసూర్‌సఐరన్ అండ్ స్టీల్ వర్క్స్, స్టేట్ బ్యాంగ్ ఆఫ్ మైసూర్, బెంగుళూరు యూనివర్సిటీ, బెంగుళూరు పాలిటెక్నిక్, మైసూర్ చాంబర్ ఆప్ కామర్స్, విశ్వేశ్వరయ్య యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్, బెంగుళూరు ప్రెస్, కన్నడ పరిషత్ లాంటి పలు ప్రధాన సంస్థలను ప్రారంభించడంలో ప్రధాన భూమిక నిర్వహించారు. ఎనిమిది యూనివర్సిటీల నుంచి గౌరవ డాక్టరేట్లు, లండన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్‌లో సభ్యత్వం, బెందగుళూరు ఐఐఎస్‌సి ఫెల్లోషిప్, గూగుల్ డూగుల్ గౌరవాలను స్వంతం చేసుకున్నారు. అపార సివిల్ ఇంజనీరింగ్ ప్రతిభను స్వంతం చేసుకున్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 14 ఏప్రిల్ 1962న తుది శ్వాస విడిచారు. సమయపాలన, అతి సాధారణ జీవితం, అంకితభావం లాంటి సుగుణాలను నిర్వచించి మనందరికీ నేటికీ ఆదర్శమూర్తిగా మన మనసుల్లో సుస్థిర స్థానం స్థిరపరుచుకున్నారు.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# పెను ప్రమాదంలో ప్రపంచ ప్రజాస్వామ్య స్ఫూర్తి

**(15 సెప్టెంబర్ "అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం" సందర్భంగా)**

పజల కొరకు ప్రజల చేత నిర్మితమైనది ప్రజల శ్రేయస్సు కోరుతున్న ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యం అంటేనే సర్వ సమానత్వానికి ప్రతీక. మానవాళి సమగ్రాభివృద్ధి కోరుతూ సమన్యాయం, సమ్మిళిత అభివృద్ధి, ఐక్యతలను సుసాధ్యం చేసేదే ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్య భవన నిర్మాణంలో ప్రతి పౌరుడు ఒక ఇటుక వలె తమ కర్తవ్యాలను నిర్వర్తిస్తూ, ఆ మహావృక్షం నీడ ప్రతి పౌరుడు సమానంగా సేదదీరడం, ఫలాలను అనుభవించడం, ప్రభుత్వ ఏర్పాటులో అందరు తమ తమ ఓటు హక్కుతో భాగస్వాములు కావడం, మానవ హక్కులను స్వేచ్ఛగా అనుభవించడం జరుగుతుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిబ్బరంగా, సుస్థిరంగా కొనసాగుతున్నది, పొరుగు దేశాలకు సగర్వ ఉదాహరణగా 145 కోట్ల నిలువెత్తు ప్రజల జేజేల మధ్య నిలబడి ఉన్నది. వార్డు సభ్యుల నుంచి పార్లమెంట్ సభ్యుల వరకు రాజకీయ వ్యవస్థలు ఓటు హక్కు ద్వారానే ఎంపిక అవుతున్నారు. భారత దేశ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛగా జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ పాలన ప్రజల సౌలభ్యం కోసం శ్రమిస్తాయి. ప్రజాస్వామ్యం వర్ధిల్లిన దేశంలో సమ న్యాయం, సమానత్వం, ఐక్యత, సామాజిక భద్రత, చట్టాలను గౌరవించడం, ఓటు హక్కు, మానవ హక్కుల పరిరక్షణ, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత లాంటి ప్రధాన అంశాలు ఇమిడి ఉంటాయి.

**అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం-2025 ఇతివృత్తం:** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య స్ఫూర్తి క్రమంగా సన్నగిల్లుతున్నది. సైనిక తిరుగుబాట్లు, అసాంఘీక శక్తుల ప్రకంపనలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను అకారణంగా గద్దెదించడాలు లాంటి అశాంతియుత వాతావరణాలు నెలకొని ఉన్నాయి. ప్రజాస్వామ్య పరిరక్షణ అవసరాలను అవగాహన పరచడానికి యునెస్కో చొరవతో ప్రతి ఏట 15 సెప్టెంబర్‌న "అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డెమొక్రసీ)" పాటించడం 2007 నుంచి పాటించడం జరుగుతోంది. ఆదర్శ ప్రజాస్వామ్యంలో అందరికీ సమ గౌరవం, పరస్పర సహకారం, సమానత్వ భావం అందాలను లక్ష్యంతో నిరంతరం అడుగులు పడుతున్నాయి. ప్రజాస్వామ్య సౌధానికి పిల్లర్లుగా ప్రజలు, ప్రభుత్వం, పౌర సమాజం, అంతర్జాతీయ సహకారం దోహదపడుతున్నాయి. ప్రజాస్వామ్య సురక్షకు స్వేచ్ఛగా, పద్ధతిగా ఎన్నికలు జరగాలి. 2025 అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం ఇతివృత్తంగా "లింగ సమానత్వ సాధన – చర్యల తర్వాత చర్యలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం వేదికగా ప్రజాస్వామ్య వ్యవస్థలను నిలుపుకోవడంతో పాటు బలీయంగా మార్చడం, ప్రజలకు ప్రజాస్వామ్య విలువలను నూరిపోయడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పలు పథకాలను రూపొందించడం, మీడియా ప్రచారాలు, ఐరాస బోధనలు లాంటివి నిర్వహించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఏఐ టెక్నాలజీలను కూడా అనుసంధానం చేయడంతో సమానత్వం, సమ్మిళిత అభివృద్ధి, ప్రజాస్వామ్య బలోపేతం నిరంతరం జరుగుతున్నాయి. ప్రజాస్వామ్యం అంటే శాంతి, స్వేచ్ఛలతో మానవ హక్కులను అనుభవించడం అని తెలుసుకోవాలి. నేడు భారత్‌లో జరుగుతున్న అవినీతి కంపులో మునిగిన రాజకీయ వ్యవస్థను రూపుమాపాలంటే ప్రజలు నిస్వార్థంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓడే మన ఆయుధమని తెలుసుకొని అవినీతిపరులకు ఓటమి వాతలు పెట్టాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రకృతి సాగు ఆదాయం బాగు నెల బాగు




## పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న మహిళా రైతు ఇంద్రజ

**మదనపల్లి :**పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ అధిక ఆదాయం పొందుతున్నారుపొలం లో 365 రోజులు పంట ఉండే విధంగా చేస్తున్నారు ఏ గ్రేడ్ మోడల్ ఎటి ఎం మోడల్ వేస్తూ అధిక ఆదాయం పొందుతున్నారు పిఎండి ఎస్ లో 30 రకాలు పంటలు వేస్తూ ఉన్నారు పూర్తిగా ఘన ద్రవ జీవామృతం కాషాయలు ఉపయోగిస్తున్నారు మదనపల్లి మండలంలో దండువారిపల్లి గ్రామం లో నివాసం ఉంటున్నారు ఈమెకు భూమిపై ఉన్న మక్కువతో భూమికి ఎలాంటి రసాయ నాలు వాడకూడదని మరియు సాయిల్ ని డిస్టర్బ్ చేయకూడదని నిర్ణయించుకుంది పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తున్నారు గత 4 సంవత్సరాలుగా ఏ గ్రేడ్ మోడల్ ఏటీఎం మోడల్ వేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు ఇలా చేయడం ద్వారా సా భూమిలో కూడా అనేక మార్పులు వస్తున్నాయని చెబుతున్నారు ఇలా చేయడం ద్వారా రైతులకు ఒక పంట నష్టం వచ్చిన మరొక పంట నుంచి ఆదాయం పొందవచ్చు ఇలా అన్ని రకాల పంటలు వేయడం ద్వారా చీడపురుగులు ఉధృతి తగ్గించుకోవచ్చు

ఏ గ్రేడ్ మోడల్

ఒక ఎకరా పొలంలో ఏ గ్రేడ్ మోడల్ లో వేరుశెనగ పంట వేసారు మరియు 5 రకాలు పంటలు పండిస్తున్నారు అలాగే 20 రకాలు బయోడైవర్సిటీ క్రాప్స్ వేసున్నారు అందులో ట్రీ ప్లాంట్స్ కుడా పెట్టుకున్నారు భూమి నీ ఎలాంటి డిస్టర్బ్ చేయకుండా భూమిని దున్నకుండా సాగు చేస్తున్నారు ఇలా చేయడం ద్వారా భూమిలో ఉన్న వానపాములు లకు ఎలాంటి హాని కలగదు ఇంకా అవి చాలా వరకు డెవలప్ అవుతాయి భూమి లో భూమిలో వాటి పని అవి చేస్తాయి విత్తనం పెట్టినప్పటి నుంచి పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ ఉన్నారు ఇలా చేయడం ద్వారా సాయిల్ కు ఎలాంటి హాని కలగదు రైతులకు కూడా పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది

ఎటిఎం మోడల్

20 సెంట్లు లో ఈ మోడల్ పద్ధతి లో పంటలు పండిస్తుంది అందులో 4 అడుగుల బెడ్ ఒక అడుగు కాలువ వచ్చే విధంగా తయారు చేసుకొని ఆకుకూరలు కాయగూరలు పండిస్తోంది ఈ మోడలు వచ్చిన కూరగాయలు ఆకుకూరలు హార్వెస్ట్ చేసిన తర్వాత డైలీ ఈవినింగ్ టైంలో అదే గ్రామంలో సొంతంగా మార్కెటింగ్ చేయడం జరుగుతుంది ఊరిలోనే ఉన్న ఇతర రైతులకు అందిస్తూ అలాగే ఆంగన్వాడీ స్కూల్ లో అదిసుంది అలాగే మహిళా రైతులకు ఈ పద్ధతులపై అవగాహన కల్పిస్తుంది

మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ రెడ్డి ఈమె ఫీల్డ్ లో విజిట్ చేసి అందులో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి మరియు ఏ గ్రేడ్ మోడల్ ఎటిఎం మోడల్ లు విజిట్ చేయడం జరిగింది







# భారత్-పాకిస్తాన్ మధ్య హై వోల్టేజ్ మ్యాచ్ టీమిండియాదే విజయమన్న షోయబ్ అక్తర్

ఆసియా కప్‌లో భాగంగా భారత్-పాకిస్తాన్ మధ్య ఆదివారం హై వోల్టేజ్ మ్యాచ్ జరుగనున్నది. ఈ మ్యాచ్‌పై పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్‌లో ఓ షోలో జరిగిన చర్చలో అక్తర్ పాల్గొన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుపై ప్రశంసలు కురిపిస్తూనే పాకిస్తాన్‌కు వార్నింగ్ ఇచ్చాడు. భారత జట్టును పాకిస్తాన్‌ను అధిగమిస్తుందనే విషయం చాలా స్పష్టంగా ఉందని.. ఘోరంగా ఓడించాలని చూస్తారు.. ఇది చాలా సులభమేనని వ్యాఖ్యానించాడు. టీమిండియా ఫైనల్‌లో పాక్‌తో కాకుండా ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడాలని కోరుకుంటుందని పేర్కొన్నాడు. చర్చ సందర్భంగా పాకిస్తాన్ మాజీ కెప్టెన్ మిస్బా ఉల్ హక్ భారత జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఇన్నింగ్స్‌ను తీర్చిదిద్దగల విరాట్ కోహ్లీ లేదని తెలిపాడు. భారత్‌కు మంచి ఆరంభం లభించకపోతే.. తొలి రెండు వికెట్లు వేగంగా కోల్పోతే పాకిస్తాన్‌కు అవకాశం ఉందని తెలిపాడు. విరాట్ కోహ్లీ లేదని.. బ్యాటింగ్ భిన్నంగా ఉంటుందని.. పాక్ కొత్త బౌలర్లను టీమిండియా బ్యాట్స్‌మెన్ పెద్దగా ఆడలేదని.. బౌలర్లు ఒత్తిడి తెస్తే పాక్ గెలిచే అవకాశం ఉంటుందని మిస్బా తెలిపాడు.



మిస్బా అభిప్రాయంతో అక్తర్ విభేదించాడు. భారత మిడిలార్డ్ ఎంతో బలంగా ఉందో చెప్పాడు. 'నేను నీ వాదనలను వ్యతిరేకించడం లేదు. కానీ, టీమిండియాకు రింకు సింగ్, సంజు శాంసన్, శుభ్‌మాన్ గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, జితేష్ శర్మ జట్టులో ఉన్నారు. అక్షర్ పటేల్ కూడా బ్యాటింగ్ చేయగలడు. రెండు వికెట్లు పడిపోయినంత మాత్రాన కుప్పకూలే జట్టు ఇది కాదు. ఇది విరాట్ కాలం నాటి జట్టు కాదు. వారిని సులభంగా అవుట్ చేయడం సులభం కాదు. వారికి అభిషేక్ శర్మ కూడా ఉన్నాడు' అంటూ అక్తర్ తెలిపాడు. భారత జట్టు మిడిలార్డర్ బలంగా ఉందని స్పష్టం చేశాడు. ఇప్పటి వరకు వరకు చూడని భారత జట్టు బలమైన మిడిలార్డర్ బ్యాటింగ్ లైనప్ అని తెలిపాడు. గత ఐదు మ్యాచుల్లో పాకిస్తాన్‌ను భారత్ ఓడించిందని గమనించాలని సూచించాడు

# పాక్‌తో మ్యాచ్ అంటే శివాలెత్తిపోయే సచిన్, కోహ్లీ మరి ఇప్పుడు ఎవరు

ప్రపంచంలోని అతిపెద్ద క్రికెట్ సమరాల్లో భారత్ పాకిస్థాన్ మ్యాచ్ ఒకటి. టోర్నీ, ఫార్మాట్‌తో సంబంధం లేకుండా ఇరుజట్లు జరిగిన ఎప్పుడు ఎదురుపడినా ఫలితంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుంది. అందుకే కాబోలు.. భారత జట్టు క్రికెట్ ఆడితే పాకిస్థాన్‌తో ఆడాలి.. బంగ్లాదేశ్‌తో ఆడితే ఏముంది కిక్కు అనే డైలాగ్ పుట్టుకొచ్చింది. అయితే.. వరల్డ్ కప్ చరిత్రలో దాయాదిపై టీమిండియా ఆధిపత్యం చెలాయిస్తూ వస్తోంది. సచిన్ టెండూల్కర్ సౌరవ్ గంగూలీ కాలం నుంచి.. విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ వరకూ ఇదే ట్రెండూ కొనసాగింది. వన్డే, టీ20.. ప్రపంచకప్ ఏదైనా టీమిండియా చేతిలో పాక్ చిత్తుగా ఓడిపోతూ వచ్చింది. ప్రస్తుతం ఆసియా కప్‌లోనూ అదే ఫలితం పునరావృతం అవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఒకప్పుడు పాక్‌తో మ్యాచ్ అంటే సచిన్, వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నారులే. ఆ తర్వాత విరాట్ కోహ్లీ ఉన్నాడుగా పక్కా విజయం మనదే అనే భావన ఉండేది. సచిన్, వీరూలు ఎప్పుడో వీడ్కోలు పలకగా.. రెండేళ్ల క్రితం టీ20లకు కోహ్లీ అల్విదా చెప్పేశాడు. సూర్యకుమార్ సారథ్యంలో జట్టుపై నమ్మకం లేదని కాదు కానీ.. ఈ దిగ్గజాల మాదిరిగా ఒత్తిడిని తట్టుకొని పాక్‌ను పడగొట్టే వీరుడు ఎవరు? అనేది తెలియాల్సి ఉంది. ఎందుకంటే.. ఈమధ్య కాలంలో విరాట్, హిట్‌మ్యాన్, రవీంద్ర జడేజా వంటి మ్యాచ్ విన్నర్లు లేకుండా దాయాదితో భారత్ తొలిసారి తలపడుతోంది.



ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు లేకపోవడమూ అందుకు కారణం. పాక్ అంటే శివాలెత్తిపోయే సీనియర్ల గైర్హాజరీలో.. కుర్రాళ్లు కసికొద్దీ కొట్టి చిరకాల ప్రత్యర్థిని వణికిస్తే అంతకంతే ఇంకేం కావాలి సగటు అభిమానికి. సచిన్ వీరబాదుడుకు పాక్ డీలాదక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెన్యా సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన 2003 వన్డే వరల్డ్ కప్‌లో సచిన్.. 2022లో ఆస్ట్రేలియాండేళ్ల క్రితం వేదికగా జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో కోహ్లీ పాక్‌పై ఆడిన ఇన్నింగ్స్ ఇప్పటికీ చిరస్మరణీయమే. షోయబ్ అక్తర్, వకార్ యూనిస్, వసీం అక్రమ్ లాంటి పాక్ పేస్ దళాన్ని ఉతికేస్తూ సచిన్ 98 రన్స్‌తో జట్టు విజయాన్ని తేలిక చేశాడు. స్వదేశంలో జరిగిన 2011 వన్డే ప్రపంచ కప్‌లోనూ పాక్‌పై సచిన్ 85 పరుగులతో చెలరేగిపోయాడు. మెల్‌బోర్న్ మైదానంలో హ్యారిస్ రవుఫ్ వేసిన 19వ ఓవర్లో విరాట్ రెండు కళ్లు చెదిరే సిక్సర్లతో మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పాడు. ఈ ఇద్దరిలా సమయోచితంగా, దూకుడుగా ఆడగల ఆటగాళ్లు కావాలి భారత్‌కు ఇప్పుడు. ప్రస్తుతం ఆసి యా కప్ స్క్వాడ్‌లోని పలువురికి పాక్ బౌలర్లను ఎదుర్కొన్న అనుభవం అంతంత మాత్రమే. దాంతో.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాక్ భావిస్తోంది. అయితే.. పాక్ జట్టు ఎత్తుల్ని చిత్తు చేసేందుకు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోనిబృందం పక్కాగా సిద్ధమవుతోంది.

# ఇండియా సెమీఫైనల్స్‌కు వెళ్లాలంటే ఇదే మార్గం

ఆసియా కప్ 2025లో భారత క్రికెట్ జట్టు, పాకిస్తాన్ జట్టుతో తలపడనుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ కేవలం ఒక ఆట మాత్రమే కాదు, ఇది రెండు దేశాల అభిమానులకు ఒక పెద్ద పండుగ. ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత జట్టు సెమీ-ఫైనల్స్‌కు దాదాపు అర్హత సాధించినట్లే. టీమిండియాకు ఈ మ్యాచ్ ఎందుకు ముఖ్యం? గ్రూప్ ఎలో ఉన్న భారత్, పాకిస్తాన్ రెండూ ఇప్పటికే ఒక్కో విజయం సాధించి రెండు పాయింట్లతో సమానంగా ఉన్నాయి. అయితే, నెట్ రన్ రేట్ విషయంలో భారత్ పాకిస్తాన్ కంటే చాలా ముందు ఉంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత్ గ్రూప్ ఎలో అగ్రస్థానంలో నిలిచి సెమీ-ఫైనల్స్‌కు సులభంగా అర్హత సాధిస్తుంది. అదే సమయంలో, పాకిస్తాన్ ఈ మ్యాచ్‌లో గెలిచి గ్రూప్ టాపర్‌గా నిలవాలని తీవ్రంగా ప్రయత్నిస్తుంది. ఈ మ్యాచ్‌తో గ్రూప్ ఏలో ఎలాంటి మార్పులు వస్తాయో చూడాలి. కొత్త ఆటగాళ్లకు అగ్నిపరీక్ష.. ఈ ముఖ్యమైన




మ్యాచ్‌లో భారత్ జట్టు స్టార్ ఆటగాళ్లు అయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా బరిలోకి దిగుతోంది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని యువ జట్టుకు ఇది ఒక నిజమైన సవాల్. ఒత్తిడితో కూడిన ఈ పరిస్థితుల్లో యువ ఆటగాళ్లు తమ సత్తాను నిరూపించుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం. భారత్-పాక్ క్రికెట్ వైరం.. ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఎల్లప్పుడూ ఒక పెద్ద ఆకర్షణగా నిలిచింది. అది వన్డే ఫార్మాట్ అయినా, టి20 ఫార్మాట్ అయినా, ఇరు జట్ల మధ్య తీవ్రమైన ఒత్తిడి, ఉత్సాహం, డ్రామాతో నిండిన మ్యాచ్‌లు జరిగాయి. ఆసియా కప్‌లో ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌లలో పాకిస్తాన్ కంటే భారత్‌కే ఎక్కువ విజయాలు ఉన్నాయి. భారత్ జట్టు కఠినమైన పరిస్థితులలో కూడా గెలిచి తమ ఆధిపత్యాన్ని నిరూపించుకుంది. ఈ 2025 ఎడిషన్‌లో పాకిస్తాన్ తమ రికార్డును మెరుగుపరుచుకుంటుందో లేక భారత్ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తుందో చూడాలి.

# ఎన్ని సార్లు డకౌట్ అయినా మళ్లీ ఛాన్స్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఆసియా కప్-2025లో భాగంగా టీమిండియా ఆడిన తొలి మ్యాచ్ జట్టు కూర్పుపై అసహనం వ్యక్తం చేశాడు. అర్ష్‌దీప్‌నకు చోటు లభించకపోవడంతో పాటు గంభీర్ 'ప్రాజెక్ట్ సంజూ' గురించి కూడా సంచలన వ్యాఖ్యలు చేశాడు. కీలకమైన భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు ఆసక్తికర చర్చకు తెరలేపాడు .'అర్ష్‌దీప్ ఒకానొక సమయంలో నెంబర్ వన్ టీ-20 బౌలర్. అలాంటి ఆటగాడికి తుది జట్టులో చోటు




కల్పించకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. అయితే ఇది కొత్త విషయం కాదు. గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఇలా జరుగుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీలో కూడా అర్షదీప్‌నకు అవకాశం రాలేదు. దుబాయ్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని స్పిన్నర్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న ట్లుగా ఉంది. గంభీర్ కోల్‌కతా నైట్ రైడర్స్‌కు టైటిల్ గెలిచినప్పుడు కూడా స్పిన్నర్ల మీదనే ఎక్కువగా ఆధారపడ్డాడు' అశ్విన్ పేర్కొన్నాడు

# పసిడి నిల్వలను పెంచుకుంటున్న రిజర్వ్ బ్యాంకులు

ప్రపంచంలో అత్యంత సురక్షిత పెట్టుబడి సాధనం ఇప్పుడు ఏమైనా ఉందా? అంటే బంగారమేనన్న సమాధానం అంతటా వినిపిస్తున్నది. భారత్ సహా వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున పోగేస్తున్న పసిడి నిల్వలే ఇందుకు ఉదాహరణ అని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో ప్రపంచ వాణిజ్య స్వరూపమే మారిపోయింది. దీంతో అన్ని దేశాలూ తమ ఆర్థిక వ్యవస్థల రక్షణార్థం గోల్డ్ రిజర్వ్‌లను పెంచుకుంటూపోతున్నాయని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) చెప్తున్నది. మరోవైపు అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు, ఆయా దేశాల యుద్ధాలు పరిస్థితుల్ని ఇంకా దిగజార్చుతున్నాయి. ఇవి దేశ జీడీపీలను, కరెన్సీలను కూలదోస్తున్నాయి. ఈ క్రమంలోనే మునుపు అమెరికా బాండ్లను భారీగా కొన్న ఆర్బీఐ.. ఇప్పుడు వాటిని తగ్గించుకునే పనిలో పడింది. ఈ ఏడాది జూన్ నాటికి 227 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయి. ఏడాది క్రితం ఇవి 242 బిలియన్ డాలర్లుగా ఉండటం గమనార్హం. ఇక చమురు దిగుమతులపైన ఆధారపడినందున భారత్‌కు విదేశీ మారకపు నిల్వలతో చాలా అవసరమే ఉన్నది. అయితే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయి కనిష్ఠాలకు దిగజారుతుండటంతో ఆర్బీఐపై ఒత్తిడి పెరుగుతున్నది. దీన్ని తగ్గించుకోవడానికి బంగారమే ప్రత్యామ్నాయంగా మారుతున్నదని ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. మరింతగా కొనుగోళ్లు.. ఇటీవలి ప్రపంచ స్వర్ణ మండలి వివరాల ప్రకారం.. 43 శాతం సెంట్రల్ బ్యాంకులు తమ పసిడి




నిల్వలను మరింత పెంచుకునే యోచనలోనే ఉన్నట్టు తేలింది. అమెరికాపై రుణ భారం గరిష్ఠంగా 37 ట్రిలియన్ డాలర్లకుపైగా ఉండటంతో ఇప్పుడు ఆ దేశ ప్రభుత్వ బాండ్లకు ఆదరణ క్షీణిస్తున్నది. పైగా ప్రెసిడెంట్ ట్రంప్ తీరు ఆ దేశ రాజకీయ అనిశ్చితికీ దారితీసే ప్రమాదం ఉండటంతో యూఎస్ డాలర్ బాండ్లకు గిరాకీ సన్నగిల్లింది. 75 శాతం సెంట్రల్ బ్యాంకులు వచ్చే ఐదేండ్లలో అమెరికా డాలర్ నిల్వల స్థానంలో గోల్డ్ రిజర్వ్‌లుంటాయని చెప్తుండటం గమనార్హం. ఫలితంగా పుత్తడిపైనే అన్ని దేశాలు దృష్టి పెడుతున్నాయి. ఇక స్టాక్ మార్కెట్లూ అల్లకల్లోలంగానే ఉంటున్నాయి. దీంతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను గోల్డ్ వైపునకే మళ్లిస్తున్నారు. ఈ కారణంగానే ఆల్‌టైమ్ హై రికార్డుల్లో బంగారం ధరలు కదలాడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు దాదాపు 1.14 లక్షలు పలుకుతున్న విషయం తెలిసిందే. దీంతో గోల్డ్‌కు ఆదరణ ఎప్పటికీ తగ్గదన్న అభిప్రాయాలైతే బలంగా నెలకొన్నాయి. మొత్తానికి ట్రంప్ అమెరికా సుంకాలతో వాణిజ్య యుద్ధం మొదలైతే సెంట్రల్ బ్యాంక్‌లు పసిడి కొనుగోళ్లను ఇంకా పెంచవచ్చన్న అంచనాలే గట్టిగా వినిపిస్తు న్నాయి. ఇదే జరిగితే ధరలు పరుగులు పెట్టడం ఖాయమనే చెప్పాలి.

# లక్షల్లో ఆదా తక్కువ వడ్డీకే హోమ్ లోన్స్ అందిస్తున్న బ్యాంకులు ఇవే

సొంతిల్లు అనేది చాలా మందికి ఒక పెద్ద కల. హోమ్ లోన్స్ సహాయంతో చాలా మంది ఈ కలను సాకారం చేసుకుంటున్నారు. అయితే లోన్ తీసుకునేటప్పుడు సరైన బ్యాంకుని ఎంచుకోవడం అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది ఈఎంఐ, మొత్తం లోన్ భారంపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా తక్కువ వడ్డీ రేటును అందించే బ్యాంకుల గురించి తెలుసుకోవడం చాలా అవసరం. మీరు రూ. 50 లక్షల హోమ్ లోన్‌ను 20 ఏళ్ల కాలానికి తీసుకోవాలనుకుంటే.. తక్కువ వడ్డీ రేట్లను అందిస్తున్న కొన్ని బ్యాంకుల జాబితా ఇక్కడ ఉంది. ఈ జాబితా ప్రకారం.. కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రైవేట్ రంగ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీని వసూలు చేస్తున్నాయి. తక్కువ వడ్డీకే హోమ్ లోన్స్ ఇచ్చే బ్యాంకులకెనరా బ్యాంక్: ప్రస్తుతం ప్రభుత్వ రంగ బ్యాంకులలో కెనరా బ్యాంక్ అత్యంత తక్కువ వడ్డీ రేట్లను అందిస్తోంది. ఇక్కడ వడ్డీ రేటు 7.3శాతం నుండి ప్రారంభమవుతుంది. రూ. 50 లక్షల రుణానికి 20 ఏళ్ల కాలానికి ఈఎంఐ సుమారుగా రూ. 39,670 ఉంటుంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: కెనరా బ్యాంక్ మాదిరిగానే యూనియన్ బ్యాంక్ కూడా 7.3శాతం వడ్డీ రేటుతో హోమ్ లోన్స్ అందిస్తోంది. 20 ఏళ్ల లోన్‌కు ఈఎంఐ దాదాపు రూ. 39,670 ఉంటుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా: బ్యాంక్ ఆఫ్ బరోడా 7.45శాతం వడ్డీ రేటుతో రుణాలను ఇస్తుంది. దీని ప్రకారం రూ. 50 లక్షల రుణానికి ఈఎంఐ రూ. 40,127గా ఉంటుంది. ఇది కూడా ఒక మంచి ఎంపిక. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఎస్బీఐ 7.5శాతం వడ్డీ రేటుతో హోమ్ లోన్స్




అందిస్తుంది. ఈ వడ్డీ రేటుతో 20 ఏళ్ల రుణానికి ఈఎంఐ రూ. 40,280 అవుతుంది. ఎస్బీఐ ఒక నమ్మకమైన, సరసమైన ఎంపిక. పంజాబ్ నేషనల్ బ్యాంక్: పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా ఎస్బీఐ మాదిరిగానే 7.5శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఇక్కడ కూడా ఈఎంఐ రూ. 40,280 ఉంటుంది

ప్రైవేట్ రంగ బ్యాంకులుప్రభుత్వ బ్యాంకుల తర్వాత కొన్ని ప్రైవేట్ బ్యాంకులు కూడా కొంచెం అటూ ఇటుగా హోమ్ లోన్స్ అందిస్తున్నాయి. వాటి వడ్డీ రేట్లు కొంచెం ఎక్కువ ఉండవచ్చు. కానీ వాటి సేవలు మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. ఐసీఐసీఐ : ఈ ప్రైవేట్ బ్యాంకు 7.7శాతం వడ్డీ రేటుతో హోమ్ లోన్స్ ఇస్తుంది. 20 సంవత్సరాల కాలానికి ఈఎంఐ రూ. 40,893గా ఉంటుంది. హెచ్‌డీఎఫ్‌సీ : హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లో వడ్డీ రేటు 7.9శాతం నుండి ప్రారంభమవుతుంది. రూ. 50 లక్షల రుణానికి ఈఎంఐ రూ. 41,511గా ఉంటుంది. కోటక్ మహీంద్రా బ్యాంక్: కోటక్ మహీంద్రా బ్యాంక్ 7.99శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఇక్కడ ఈఎంఐ రూ. 41,791గా ఉంటుంది. యాక్సిస్ బ్యాంక్: యాక్సిస్ బ్యాంక్ 8.35శాతం వడ్డీ రేటుతో గృహ రుణాలను అందిస్తుంది. తర్వాత కొన్ని ప్రైవేట్ బ్యాంకులు కూడా కొంచెం ఈ వడ్డీ రేటుతో ఈఎంఐ రూ. 42,918 అవుతుంది. హోమ్ లోన్ తీసుకునే ముందు మీరు కోరుకున్న బ్యాంకు యొక్క తాజా వడ్డీ రేట్లను, నిబంధనలను ఒకటికి రెండు సార్లు సరి చూసుకోవడం మంచిది. అలాగే మొత్తం రుణ భారంపై వడ్డీ రేటు ప్రభావాన్ని అంచనా వేయడానికి ఈఎంఐ కాలిక్యులేటర్ ఉపయోగించడం చాలా బెటర్. మీ అవసరాలకు, ఆర్థిక స్థితికి ఏ బ్యాంక్ ఉత్తమమో తెలుసుకోవడానికి మీరు వివిధ బ్యాంకుల మధ్య పోల్చి చూసుకోవచ్చు.

# న్వెస్టర్లకు అలర్ట్ వచ్చే వారం సెప్టెంబర్ 15 నుంచి రానున్న ఐపీఓలు ఇవే

దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చింది. సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే వారంలో ఐదు కొత్త ఐపీఓలు రాబోతున్నాయి. అలాగే మరో 11 కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి . ఇందులో అర్బన్ కంపెనీ సహా అనేకం ఉన్నాయి. దీంతో వచ్చే వారం ఇన్వెస్టర్లకు పెట్టుబడి పెట్టేందుకు మంచి అవకాశం లభించనుంది. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం. కొత్తగా ప్రారంభమయ్యే 1. యూరో ప్రతీక్ సేల్స్ వాల్ ప్యానెల్‌ల తయారీలో పేరుగాంచిన యూరో ప్రతీక్ సేల్స్ సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతుంది. ఈ ఐపీఓ ధరల శ్రేణి ఒక్కో షేరుకు రూ.235 నుంచి రూ.247 వరకు ఉంటుంది. ఒక లాట్‌లో 60 షేర్లు ఉంటాయి. ఈ ఆఫర్ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్‌రూపంలో ఉంటుంది. దీనిలో ప్రమోటర్లు రూ.451.31 కోట్ల విలువైన షేర్లను విక్రయిస్తారు. గుజరాత్‌కు చెందినబార్‌ల తయారీ సంస్థ, తన ని సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు తెరుస్తుంది. ఈ ధరల శ్రేణి రూ.94 నుంచి రూ. 99 వరకు ఉంటుంది. ఒక లాట్‌లో 150 షేర్లు ఉంటాయి. రూ. 148.50 కోట్ల విలువైన ఈ ఇష్యూ పూర్తిగా కొత్త షేర్ల జారీ. దీని ద్వారా సేకరించిన నిధులను రుణ చెల్లింపు, కార్పొరేట్ అవసరాల కోసం ఉపయోగిస్తారు. వచ్చే వారంలో మూడు కూడా




రాబోతున్నాయి. టెక్‌డి సైబర్‌సెక్యూరిటీ సెప్టెంబర్ 15 నుంచి 17 వరకు, రూ. 38.99 కోట్ల ఇష్యూ సైజు, ధరల శ్రేణి రూ. 183- రూ.193సంపత్ అలసబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతుంది. ఈ ఐపీఓ ధరల శ్రేణి ఒక్కో షేరుకు రూ.235 నుంచి రూ.247 వరకు ఉంటుంది. ఒక లాట్‌లో 60 షేర్లు ఉంటాయి. ఈ ఆఫర్ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్‌రూపంలో ఉంటుంది. దీనిలో ప్రమోటర్లు రూ.451.31 కోట్ల విలువైన షేర్లను విక్రయిస్తారు. గుజరాత్‌కు చెందినబార్‌ల ర్యామినియం సెప్టెంబర్ 17 నుంచి 19 వరకు, రూ. 30.53 కోట్ల ఇష్యూ సైజుతో, ధరల శ్రేణి రూ. 114- రూ. 120. జేడీ కేబుల్స్ సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు, రూ. 95.99 కోట్ల ఇష్యూ సైజుతో, ధరల శ్రేణి రూ. 144- రూ. 152. స్టాక్ మార్కెట్ లిస్టింగ్‌లువచ్చే వారం 11 కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి. ఇందులో పెట్టుబడిదారుల నుంచి అద్భుతమైన స్పందన పొందిన అర్బన్ కంపెనీ కూడా ఉంది. సెప్టెంబర్ 15: వశిష్ఠ లగ్జరీ ఫ్యాషన్సెప్టెంబర్ 16: నిలాచల్ కార్బో మెటాలిక్స్, కృపాలు మెటల్స్, టౌరియన్ కార్బన్ స్టీల్ ఇంజనీరింగ్సెప్టెంబర్ 17: శ్రీంగర్ హౌస్ ఆఫ్ మంగళసూత్ర, అర్బన్ కంపెనీ, దేవ్ యాక్సిలరేటర్, జె అంబే సూపర్ మార్కెట్లు, గెలాక్సీ మెడికేర్

# మిరాయ్‌లో ప్రభాస్ వాయిస్ కోసం ఏఐ వాడారంటూ ప్రచారం

టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ మూవీ "మిరాయ్" సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికర విషయం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా ఆరంభంలో వినిపించిన ప్రభాస్ వాయిస్ ఓవర్ అభిమానులను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కానీ తాజాగా, ఆ వాయిస్ ప్రభాస్ ఒరిజినల్ వాయిస్ కాదు అన్న వార్తలు జోరుగా వైరల్ అవుతున్నాయి. సినిమా స్టార్టింగ్‌లో కథా నేపథ్యాన్ని పరిచయం చేసే భాగంలో ప్రభాస్ గళం వినిపించింది. ఇది అభిమానులకు ఒక థ్రిల్‌లా అనిపించిందన్న సంగతి నిజమే. కానీ ఆ వాయిస్‌ను ఏఐ టెక్నాలజీ ద్వారా రీక్రియేట్ చేశారని ఫిల్మ్ నగర్ టాక్. ప్రభాస్ అనుమతితోనే ఈ పనిని చక్కగా ప్లాన్ చేసి, చాలా నాణ్యతతో ఫినిష్ చేశారని సమాచారం.ప్రభాస్ వాయిస్ డెలివరీ గురించి అభిమానులకి క్లారిటీ ఉంది. అయితే మిరాయ్‌లో వినిపించిన వాయిస్ చాలా క్లియర్‌గా, స్పీడ్‌గా, మృదుత్వంతో సాగింది. దీంతో ఇది ప్రభాస్ నిజమైన వాయిస్ కాదేమో? అనే అనుమానాలు మొదలయ్యాయి. ఇప్పుడు వినిపిస్తున్న టాక్ క్లియర్‌గా, స్పీడ్‌గా, మృదుత్వంతో సాగింది. పకారం, ఇది ఏఐ వాయిస్ జనరేషన్‌తో రూపొందించబడినదే అని అంటున్నారు. ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే%ా% మిరాయ్ సక్సెస్ మీట్‌లో



చిత్రబృందం మాత్రం ఈ విషయాన్ని ఓపెన్ చేయలేదు. అందరూ "ప్రభాస్ గారికి థ్యాంక్స్" అని మాట్లాడినప్పటికీ, ఏఐ వాడారని ఎక్కడా స్పష్టత ఇవ్వలేదు. కానీ సినీ నిపుణులు చెబుతున్నది ఏంటంటే, వాయిస్ టోన్, డెలివరీ అంతా ఏఐతోనే జరిగిందని అంటున్నారు.ఇక చిత్రంలో రానా క్యామియో చేయగా, నిధి స్పెషల్ సాంగ్ చేసిందట. కాని నిధి అగర్వాల్ స్పెషల్ డాన్స్ నెంబర్ కట్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం చిత్ర బృందం ఈ విషయంపై స్పందించలేదు. కానీ అభిమానులు, టెక్ ఎక్స్‌పర్ట్స్ మాత్రం ప్రభాస్ వాయిస్ కచ్చితంగా ఏఐ టూల్స్ సహాయంతో రూపొందించారని అంటున్నారు. ఇక మిరాయ్ ఇప్పుడు బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తుంది. చిత్రానికి అంతటా పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. ఈ క్రమంలో కలెక్షన్స్ కూడా పెరుగుతూ పోతున్నాయి.

# మిరాయ్ సినిమాతో సెన్సేషన్

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా మిరాయ్. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ప్రస్తుతం ఈ సినిమాలో నటించిన హీరోయిన్ రితికా నాయక్ గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు.ప్రస్తుతం తేజ సజ్జా నటించిన మిరాయ్ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇందులో మంచు మనోజ్, శ్రియా కీలకపాత్రలు పోషించారు. అలాగే కథానాయికగా రితికా నాయక్ అదరగొట్టింది. అందం, అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తేజ సజ్జా నటించిన మిరాయ్ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇందులో మంచు మనోజ్, శ్రియా కీలకపాత్రలు పోషించారు. అలాగే కథానాయికగా రితికా నాయక్ అదరగొట్టింది. అందం, అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ .దీంతో ఆమె గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ సెర్చ్ చేస్తున్నారు. 27 అక్టోబర్ 1997న ఢిల్లీలోని ఒక మధ్యతరగతి ఒడియా కుటుంబంలో జన్మించింది ఈ అమ్మడు. ఢిల్లీ పోలీస్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించి, ఆపై మాస్టర్స్ కోసం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చేరింది.దీంతో ఆమె గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ సెర్చ్ చేస్తున్నారు. 27 అక్టోబర్ 1997న ఢిల్లీలోని ఒక మధ్యతరగతి ఒడియా కుటుంబంలో జన్మించింది ఈ అమ్మడు. ఢిల్లీ పోలీస్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించి, ఆపై మాస్టర్స్ కోసం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చేరింది.2019లో, రితిక ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ సీజన్ 12 గెలుచుకుంది. ఆ తర్వాత మోడలింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. 2022లో విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. 2019లో, రితిక ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ సీజన్ 12 గెలుచుకుంది. ఆ తర్వాత మోడలింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. 2022లో విశ్వక్ సేన్



నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసిం2023లో హాయ్ నాన్న చిత్రంలో నాని కూతురి పాత్రలో కనిపించింది. ఇటీవల విడుదలైన తెలుగు ఫాంటసీ చిత్రం మిరాయ్‌లో కథానాయికగా కనిపించింది. ఇందులో విభ పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఆమె నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు మేకర్స్. 2023లో హాయ్ నాన్న చిత్రంలో నాని కూతురి పాత్రలో కనిపించింది. ఇటీవల విడుదలైన తెలుగు ఫాంటసీ చిత్రం మిరాయ్‌లో కథానాయికగా కనిపించింది. ఇందులో విభ పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఆమె నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు మేకర్స్.మిరాయ్ చిత్రంలో తేజ సజ్జా, మంచు మనోజ్,శ్రియ కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్‌లు నిర్మించారు. ఈ చిత్రంలో జయరామ్, జగపతి బాబు, రాజేంద్రనాథ్ జుట్షి, పవన్ చోప్రా ముఖ్య పాత్రలలో కనిపించారు. మిరాయ్ చిత్రంలో తేజ సజ్జా, మంచు మనోజ్,శ్రియ కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్‌లు నిర్మించారు. ఈ చిత్రంలో జయం –మ్, జగపతి బాబు, రాజేంద్రనాథ్ జుట్షి, పవన్ చోప్రా ముఖ్య పాత్రలలో కనిపించారు.

# ఒకొక్కరికి ఇచ్చిపడేసిన నాగ్

బిగ్ బాస్ సీజన్ 9లో నిన్నటి ఎపిసోడ్ లో నాగార్జున హౌస్ మేట్స్ ను ఉతికి ఆరేశారు. బిగ్ బాస్ మొదలై ఈరోజుకు వారం. మొదటి వారం ఎలిమినేషన్ నేడు జరగనుంది. ఈ వారం నామినేషన్స్‌లో ఉన్నది శ్రష్ఠి వర్మ, ఫ్లోరా షైనీ, రీతూ చౌదరి, సంజనా గల్రానీ, తనూజా గౌడ, సుమన్ శెట్టి, రాము రాథోడ్, డీమన్ పవన్, ఇమ్మానుయేల్. వీరిలో శ్రష్ఠి వర్మ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యిందని తెలుస్తుంది. ఈ అమ్మడు వచ్చిన వారం లో పెద్దగా ఎక్కడా కనిపించలేదు. అలాగే ఓటింగ్ లోనూ ఈ చిన్నదానికి తక్కువ ఓట్లు పడ్డాయి. దాంతో శ్రష్ఠి వర్మ హౌస్ నుంచి బయటకు వచ్చేస్తుందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే శనివారం జరిగిన ఎపిసోడ్ లో కింగ్ నాగార్జున ఒకొక్కరికి ఇచ్చిపడేశారు. ముఖ్యంగా హరీష్, శ్రీజ దమ్ము, మనీష్..ముందుగా కెప్టెన్ అయిన సంజనను నాగ్ అభినందించారు. అలాగే కెప్టెన్ మాట ఎవరూ వినడం లేదు అని చెప్పుకొచ్చింది సంజన. ఆతర్వాత సంజనకు, ఫ్లోరా షైనీకి



మధ్య జరిగిన దాని గురించి అడిగారు నాగ్. ఫ్రీబార్డ్ అన్న పదాన్ని ఫ్లోరా షైనీ తప్పుగా తీసుకుందని సంజన నాగ్ కు తెలిపింది. ఇక ఈ ఇద్దరి మధ్య గొడవను దాదాపు క్లియర్ చేశారు నాగ్. అంతే కాదు నాగ్ ముందే కన్నీళు కూడా పెట్టుకుంది సంజన. ఫ్లోరా బ్యాడ్ వర్డ్స్ యూజ్ చేసిందని గుర్తు చేస్తూ నాగ్ ముందు ఏడ్చేసింది సంజన.ఇమ్మూ గురించి మాట్లాడారు. అందర్నీ నవ్వించాలనే అలా చేశా ఆతర్వాత వెళ్లి క్షమాపణ చెప్పా అని ఇమ్మానుయేల్ అన్నాడు. గుండు అంకుల్ అనే మాటని సరదాగా అన్నాడని హౌస్ లో ఎంతమంది అనుకుంటున్నారు అని అడిగారు నాగార్జున. దాంతో అందరూ చేతులు పైకిఎత్తారు. 'చూశావా హరీష్.. హౌస్‌లో ఉన్న వాళ్లే కాదు.. బయట ఆడియన్స్ కూడా అదే అనుకున్నారు. ఇమ్మూ అలా చేసింది నవ్వించడానికే తప్ప బాడీ షేమింగ్ కాదు అని నాగ్ అన్నారు. దాంతో ఇమ్మానుయేల్ ఒక్కసారిగా ఏడ్చేశాడు. 'ఆడియన్స్ అంతా నీ పక్కనే ఉన్నారు.. నువ్వు చేసింది కరెక్ట్ అనుకుంటున్నారు. నువ్వు సరదాగా అన్నావ్ తప్పు.. రాంగ్‌గా అనలేదని జనం నమ్మారు.. నువ్వు ఇలాగే ఎంటర్ టైన్ చేస్తూ హ్యాపీగా ఉండు అని ఇమ్మూకు చెప్పాడు నాగ్. అయినా కూడా హరీష్ వితండవాదం చేయడానికి ప్రయత్నించాడు. నాగ్ చెప్తున్నా వినకుండా ఇమ్మూదే తప్పు అన్నట్టుగా మాట్లాడాడు హరీష్.

# నాని 'ది ప్యారడైజ్' నుంచి ఊహించని ట్విస్ట్

ఇటీవలే 'హిట్ 3'తో ఘన విజయం సాధించి, తనదైన శైలిలో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని, ఇప్పుడు మరో మాస్ అండ్ ఇంటెన్స్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం రూపొందుతుంది.. 2023లో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'దసరా' భారీ హిట్ సాధించడంతో, ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీలో నాని 'జడల్' అనే పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌లో నాని రగ్డ్ అండ్ రా అవతారంలో కనిపించి అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో 30 ఎకరాల విస్తీర్ణంలో వేసిన భారీ స్లమ్ సెట్లో షూటింగ్ శరవేగంగా సాగుతోంది.ఈ చిత్రంలో విలన్‌గా డైలాగ్ కింగ్ మోహన్‌బాబు నటిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. కానీ మేకర్స్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయితే తాజాగా, తన ప్రాజెక్ట్ కి సంబంధించిన ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న మంచు లక్ష్మి, తన తండ్రి మోహన్‌బాబు 'ది ప్యారడైజ్'లో కీలక పాత్రలో నటిస్తున్నారని చెప్పేసింది. ఈ విషయం బయటకు వచ్చిందో లేదో తెలియదు కానీ చెప్పేస్తున్నా. 'ది ప్యారడైజ్'లో నాన్న గారు నటిస్తున్నారు. ఈ



వయసులోనూ ఆయన ఇంత కష్టపడడం చూస్తే ఆశ్చర్యం వేస్తోంది. తన తొలి సినిమాలా భావించి ఆ పాత్ర కోసం ఎంతో డెడికేషన్ చూపిస్తున్నారు అని మంచు లక్ష్మి పేర్కొంది.ఇక మోహన్‌బాబు పాత్రతో పాటు మరో పెద్ద అప్‌డేట్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమాలో ఓ స్పెషల్ క్యామియోలో కనిపించనున్నారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఓ స్లమ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే కీలక సన్నివేశంలో చిరంజీవిని చూపించాలనే ఆలోచనతో దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కథ రాసుకోగా, అది ఇటీవల చిరంజీవిని కలిసి వినిపించగా, ఆయన వెంటనే ఓకే చేసినట్టు సమాచారం. త్వరలోనే ఆయన సెట్స్ లోకి అడుగుపెట్టనున్నట్లు టాక్. అయితే ఇప్పటికీ మేకర్స్ మాత్రం ఈ విషయం పై అధికారిక ప్రకటన ఇవ్వలేదు. అయితే ఓదెల చిరంజీవి కాంబినేషన్‌లో ఓ సినిమా కూడా త్వరలో ప్రారంభం కానుండటంతో ఈ మల్టీ స్టారర్ స్పెషాలిటీపై ఆసక్తి మరింత పెరిగింది.

# రవితేజ కూతురు ఇప్పుడు ఎలా ఉందో చూశారా



మాస్ మహారాజ రవితేజ చాలా కాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ సినిమాలు చేస్తున్నా కూడా అవి ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నాయి. అయినా కూడా రవితేజ వెనకాడకుండా సినిమాలు చేస్తూనే ఉన్నారు. ధమాకా సినిమా తర్వాత ఆ రేంజ్ హిట్ కోసం రవితేజ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు మాస్ జాతర సినిమాతో ప్రేక్షకులు అలరించడానికి రెడీ అవుతున్నాడు మాస్ రాజా.. ఈ సినిమాలో రవితేజకు జోడీగా శ్రీలీల నటిస్తుంది. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ లో రవితేజ డబుల్ ఎనర్జీతో కనిపిస్తున్నారు.స్టార్ హీరో సినిమాలో సాయి పల్లవి.. ఆ హీరోయిన్‌ను తీసేసి మరి ఈ అమ్మడిని ఒకే చేశారా.?ఫ్యాన్స్ రవితేజను ఎలా చూడాలనుకుంటున్నారో ఈ సినిమాలో ఆయన అలా కనిపిస్తున్నారు. కాగా మరోసారి రవితేజ పోలీస్ పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ లో యాక్షన్ సీన్స్ తోపాటు రవితేజ మార్క్ కామెడీ కూడా కనిపిస్తుంది. అలాగే రాజేంద్ర ప్రసాద్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. రవితేజ, రాజేంద్ర ప్రసాద్ కాంబో సీన్స్ అదిరిపోయేలా కనిపిస్తున్నాయి. మాస్ జాతర సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. భాను భోగవరపు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇదిలా ఉంటే రవితేజ కూతురు గురించి సోషల్ మీడియాలో కొన్ని వైరల్ అవుతున్నాయి.శ్రీదేవి తర్వాత అంత అందగత్తె.! కానీ ఇప్పుడు ఇలాకేరాఫ్ కంచరపాలెం సలీమా ఇప్పుడు ఎలా ఉందో తెలుసా.? ఆమె బ్యాగ్రౌండ్ తెలిస్తే ఫ్యూజులు ఎగురుతాయిరవితేజ కూతురు పేరు మోక్షద భూపతి రాజు. బయట పెద్దగా కనిపించని మోక్షద ఫోటోస్.. ఇప్పుడు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మోక్షద త్వరలోనే సినిమాల్లోకి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కానీ కథానాయికగా కాకుండా నిర్మాతగా సినీరంగంలోకి ఎంట్రీ ఇవ్వనుందట. తండ్రి బ్యానర్ ఆర్ టీ టీమ్ వర్క్స్ కాకుండా కొత్తగా మరో బ్యానర్ స్టార్ట్ చేసి సినిమాలను నిర్మించాలనుకుంటుందట. ప్రస్తుతం మోక్షద సితార సంస్థలో చేరి ప్రొడక్షన్ మెళకువలు నేర్చుకునే పనిలో ఉందని టాక్.

# హీరో శ్రీకాంత్ కూతురు మేధ ఇప్పుడేం చేస్తుందో తెలుసా

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో తనదైన ముద్ర వేశారు హీరో శ్రీకాంత్. లవ్, ఫ్యామిలీ డ్రామాలతో జనాలను ఆకట్టుకున్నారు. అప్పట్లో వరుస హిట్లతో సత్తా చాటారు. ఇప్పుడు సహాయ నటుడిగా రాణిస్తున్నారు. యంగ్ హీరోల చిత్రాల్లో క్యారెక్టర్ రోల్స్, విలన్ రోల్స్ పోషిస్తున్నారు. మరోవైపు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా తెరంగేట్రం చేశారు. నటుడిగా విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం రోషన్ సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నారు. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి క్రేజ్ సంపాదించుకున్నారు రోషన్.ఇదిలా ఉంటే.. ఇప్పుడు శ్రీకాంత్ తనయ మేధా గురించి తెగ సెర్చ్ చేస్తున్నారు జనాలు. ప్రస్తుతం ఆమె ఏం చేస్తుందో తెలుసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం తన ఫ్యామిలీతో కలిసి తిరుమలకు వెళ్లారు శ్రీకాంత్. ఆ సమయంలో అందరి దృష్టిని ఆకర్షించింది మేధ. చీరకట్టులో సింపుల్ లుక్ లోనే ఎంతో అందంగా కనిపించింది. దీంతో ఆమె హీరోయిన్లకు మించిన అందంతో



కట్టిపడేస్తుందని కామెంట్స్ చేశారుఅయితే మేధా ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ 4వ సంవత్సరం చేస్తుందని సమాచారం. తాను విదేశాల్లో చదువుకుని ఉద్యోగం చేస్తుందట. సినిమాల్లోకి రావాలనే ఆసక్తి.. నటించాలనే ఇంట్రెస్ట్ తనకు లేవట. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత సినిమా గురించి ఆలోచించనుందట. మేధ చిన్నప్పుడే నృత్యం నేర్చుకుంది. అలాగే ఆమె బాస్కెట్ బాల్ క్రీడాకారిణి. ఆమె జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొంది

# అరుణాచలంలో రజినీకాంత్ ని కాదు



సక్సెస్ అంటే స్విగ్గీలో పెట్టిన ఆర్డర్ కాదు వెంటనే రావడానికి.. దానికోసం ఎంతో పట్టుదల, కృషి అన్నింటికీ మించి ఓర్పు ఉండాలి. ఒక బిజినెస్ మ్యాన్ గా ఇండస్ట్రీలో ఎదగాలంటే ఓర్పు కచ్చితంగా ఉండాలి. ఎన్ని అవమానాలు, అడ్డంకులు వచ్చినా ఎదుర్కోవాలి. అవన్నీ ఎదుర్కొని ఇన్నాళ్లకు ఆ సక్సెస్ ను అందుకున్నాడు నిర్మాత టీజీ విశ్వప్రసాద్ .పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పెట్టిన దగ్గర నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే వస్తున్నాడు. పెద్ద పెద్ద స్టార్స్ తో సినిమాలు తీసినా విజయం మాత్రం దక్కలేదు. చివరకు మిరాయ్ తో ఆ విజయాన్ని అందుకున్నాడు విశ్వప్రసాద్.ఇక మిరాయ్ సక్సెస్ మీట్ లో టీజీ విశ్వప్రసాద్ ఇన్నాళ్లు పడిన బాధను మొత్తం వెళ్లగక్కాడు. చురకలు పెట్టాల్సిన వాళ్లకు గట్టిగా పెట్టాడు. ట్రోల్స్ కు సమాధానం చెప్పాడు. పీపుల్ మీడియా నుంచి వచ్చిన ప్రతి సినిమా ఫ్లాప్ అవుతుంటే.. సోషల్ మీడియాలో ఆయనపై మీమ్స్ వేశారు.